

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 279 గురువారం 08 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం

- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు
- 'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'
- తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదు
- దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారు.
- ఒకప్పుడు మనకు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేది
- ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోంది



ఎన్నికల కమిషనర్ల నియామకాల తీర్పు రికాల్‌పై పిటిషన్



- స్వీకరించిన సుప్రీంకోర్టు
- ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై సుప్రీంకోర్టులో మరో కీలక మలుపు
- నాటి తీర్పును వెనక్కి తీసుకోవాలంటూ పిటిషన్ దాఖలైంది
- పిటిషన్‌ను పరిశీలిస్తామమని ప్రధాన న్యాయమూర్తి వెల్లడి



త్వరలో డీపీఆర్

- గోదావరి డెల్టాలో రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే పూర్తి
- గోదావరి డెల్టా ఆధునీకరణ, శాశ్వత ముంపు సమస్య పరిష్కారంపై మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో సమీక్షించారు.
- రూ.13.4 కోట్లతో నిర్వహించిన లైడార్ సర్వే ఆధారంగా డీపీఆర్ సిద్ధం
- రూపొందుతున్న సమగ్ర ప్రాజెక్టు నివేదిక
- అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు చర్యలు

అమరావతి

గోదావరి డెల్టా ప్రాంతంలో ఏటా వస్తున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధునీకరణ పనులకు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు, సాంకేతిక నిపుణులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.13 కోట్ల 40 లక్షల భారీ వ్యయంతో - మిగతా3లో

మీడియాకు స్పష్టంగా వివరించాలి



- ప్రజల మాట వింటేనే ఎక్కువకాలం జనంలో ఉంటారు
- కేబినెట్ భేటీ అనంతరం చంద్రబాబు, మంత్రులతో పలు అంశాలపై చర్చలు
- జగనన్న కాలనీల్లో ఖాళీ ప్లాట్లు ఉంటే ఇతరులకు కేటాయించాలని సీఎం ఆదేశించారు
- కర్మయోగి కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి మంత్రులు శిక్షణ ఇవ్వాలని

అమరావతి

సచివాలయంలో మంత్రివర్గ భేటీ అనంతరం తాజా పరిమాణాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. జగనన్న కాలనీల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లకు ఇక కొత్త కేటాయింపులు, లబ్ధిదారులకు మరింత వెసులుబాటు కల్పించేలా కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇల్లు కట్టుకునేందుకు ఆసక్తి ఉన్నవారికి ప్లాట్లు ఇవ్వాలని చెప్పారు. ప్లాట్లు దక్కిన వారు తమకు అక్కర్లేదంటే మరో ప్రాంతంలో - మిగతా3లో



ఎంపీలను కొడతారా ఇక్కడి నుంచి కదిలేదే లేదు

- నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన
- జంతర్ మంతర్‌వైపు వెళ్తున్న ఇండియా కూటమి ఎంపీలను అడ్డుకున్న దిల్లీ పోలీసులు
- నేలపై పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక గాంధీ
- పోలీసులు తనను గాయపరిచి కింద పడేశారని ఆగ్రహం!



యూపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆరాధన మిశ్రా..

- బ్రాహ్మణ ఓట్లపై కాంగ్రెస్ గురి
- యూపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బ్రాహ్మణ నేత ఆరాధన మిశ్రా నియామకం
- బ్రాహ్మణ ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పాత వ్యూహం
- 2017లోనూ ప్రశాంత్ కిశోర్ సలహాతో ఇదే ప్రయోగం విఫలం

డ్రగ్స్‌పై యుద్ధం..

- సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్
- ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కార్యాచరణ
- 'ఆపరేషన్ చైతన్య', 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాల విస్తరణకు ఆదేశం
- డ్రగ్స్ నివారణపై సమన్వయం కోసం త్వరలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్
- అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయి పర్యటనలు
- గంజాయి రవాణాపై ఉక్కుపాదం, సరిహద్దుల్లో నిఘా పటిష్ఠం

ఓటర్ల జాబితాపై ప్రత్యేక డ్రైవ్



- 'అనర్హులను తొలగించడమే లక్ష్యం'
- సర్ ప్రక్రియలో ఓటర్ల జాబితా నుంచి అనర్హులుగా గుర్తించినవారిని గురువారం నుంచి బీఎల్ఓలు బూత్ స్థాయిలో పరిశీలన చేయనున్నారు.
- ఈ మేరకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.
- నేటి నుంచి సర్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సీఈవో నిర్ణయం

అమరావతి

ఏపీలో సర్' ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి అనర్హులుగా గుర్తించినవారిని నేడు (గురువారం) నుంచి బీఎల్ఓలు బూత్ స్థాయిలో పరిశీలన చేయనున్నారు. ఈ మేరకు నేటి నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ వెల్లడిం చారు. ప్రతి అర్హతగల ఓటర్‌ను చేర్చి, ఓటర్ల జాబితాలో అనర్హుల నమోదులు ఏవీ మిగిలిపోకుండా చూడాలన్న భారత ఎన్నికల సంఘం లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రత్యేక విస్తృత సవరణ, 2026 కింద జరిగిన గణన దశలో, బీఎల్ఓలు 15 జూన్ నుంచి 24 - మిగతా3లో



దిల్లీలో కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

- గర్భిణి, చిన్నారితో సహా ముగ్గురు మృతి
- సీమాపురిలో భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి
- మరో ఎనిమిది మందికి గాయాలు



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. డ్రగ్స్ నిర్మూలనపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లిలో జరిగిన మంత్రుల బృందం సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించాలని - మిగతా3లో

వైల్డ్ కార్డ్ ఎంట్రీలపైనే జగన్ ఆశలు



విశాఖపట్టణం : వైసీపీలో వారసత్వ రాజకీయాలు జోరుగా సాగుతూ ఉంటాయి. జగన్ కూడా వైయస్ వారసుడే కాబట్టి.. పైగా ఆయన పేరు చెప్పుకునే పార్టీకి పేరు పెట్టుకున్నారు. వైయస్ పేరు లేకుంటే జగన్ కు ఈరోజుకు కూడా గుర్తింపు లేదు. ఎందుకంటే రాజశేఖర్ రెడ్డి వేసిన రాజకీయ పునాదులు అటువంటివి. జగన్ పార్టీలో కూడా వారసత్వ రాజకీయాలు జోరుగా సాగుతూ ఉంటాయి. అందువల్లే ఆ పార్టీలో ఉన్న నాయకులు తమ వారసులను లేదా బంధువులను.. ఇతర అనుచరులను రాజకీయాల్లోకి తీసుకొస్తూ ఉంటారు.ప్రస్తుతం ఏపీలో పురపాలక ఎన్నికలు జరగబోతున్నాయి. వైసిపి ఇప్పుడు అధికారం లేదు. అలాగని పూర్తిగా హ్యాండ్సప్ అవ్వకుండా.. గట్టిగా పోరాటం చేయాలని నేతలు నిర్ణయించుకున్నారు. అందువల్లే కీలకమైన నగర పాలకాలలో పోటీకి సై అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. నాడు విశాఖపట్నం.. గుంటూరు.. నెల్లూరు నగర పాలకాలను వైసిపి దక్కించుకుంది. అయితే ఈసారి కూడా ఆ మూడు స్థానాల మీద గట్టిగా దృష్టి సారించినట్టు సమాచారం.. అందువల్లే ఈ మూడు కార్పొరేషన్లలో కొత్త పేర్లు తెరమీదకి వచ్చినట్టు ప్రచారం జరుగుతుంది.విశాఖపట్నంలో బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష.. గుంటూరు నుంచి మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక.. నెల్లూరు నుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేర్లు వినిపిస్తున్నాయి. విశాఖపట్నం వైసిపికి కీలకమైన రాజకీయ కేంద్రం. ఇక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. పొలిటికల్గా యాక్టివ్ గా ఉన్న అనూషకు ఇటీవల భీమిలి సెగ్మెంట్ బాధితులు అప్పగించింది పార్టీ. వాస్తవానికి ఆమెను జిల్లా పరిషత్ కు పోటీ చేయించే ఆలోచనలో బొత్స ఉన్నారని చర్చ కూడా నడిచింది. ఆ తర్వాత రాజకీయ పరిణామాలు వేరే విధంగా మారిపోయాయి. దీంతో భీమిలి అనూష చేతికి సొంతమయ్యాయి. భీమిలిలో పార్టీని బలోపేతం చేస్తూనే.. విశాఖ మేయర్ పీఠం రేసులో అనూషను నిలబడితే ఎలా ఉంటుందనే ఆలోచన వైసీపీకి వచ్చినట్టు తెలుస్తోంది.ఇక గుంటూరు కార్పొరేషన్ విషయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక పేరు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఈమె తండ్రికి సపోర్ట్ గా నిలుస్తున్నారు. ఆమధ్య రాంబాబు కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చర్చకు దారి తీసినప్పుడు మౌనిక పొలిటికల్ స్క్రీన్ మీదకి వచ్చారు. నాడు ఆమె తండ్రికి సపోర్ట్ గా నిలిచారు. ఇక అధికార పక్షానికి గట్టిగానే కౌంటర్లు ఇచ్చారు. నాడు రాంబాబుకు సరైన వారసురాలు దొరికిందని రాజకీయవర్గాలలో చర్చ మొదలైంది. రాంబాబు ఆ మధ్య జైలుకు వెళ్లిన తర్వాత బెయిల్ మీద బయటకు వచ్చారు. ఆ తర్వాత మౌనిక అంతగా కనిపించలేదు. అయినా సరే ఆమెనే గుంటూరుకు దించితే బాగుంటుంది అని చర్చ నడుస్తోంది.నెల్లూరు కార్పొరేషన్ విషయానికొస్తే మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేరు వినిపిస్తోంది. గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అయిన సమయంలో పూజిత తండ్రికి సపోర్ట్ గా నిలిచారు. రాజకీయంగా స్పందించారు. ప్రస్తుతం ఆమె వైసీపీ మహిళా విభాగం సంబంధించి వర్కింగ్ ప్రెసిడెంట్గా కొనసాగుతున్నారు. అనూష, మౌనికతో పోల్చి చూస్తే పూజిత పార్టీ వ్యవహారాలలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాత్రలు పోషిస్తున్నారు. రాజకీయంగా యాక్టివ్గా కొనసాగుతున్నారు.. సో ఈ దగ్గర 3 ముఖ్యమైన కార్పొరేషన్లలో ముగ్గురు వారసురాళ్లను రంగంలోకి దింపితే.. క్యాడర్లో కూడా ఉత్సాహం పెరుగుతుందని వైసీపీ పెద్దలు భావిస్తున్నారు.. తండ్రులకు సీనియారిటీ ఉండడం.. కుమార్తెలు కూడా దూకుడుగా ఉండడంతో రాజకీయంగా కలిసి వస్తుందని వైసీపీ అధిష్టానం భావిస్తుంది. అయితే ఇంతవరకు రిజర్వేషన్లు తేలలేదు కాబట్టి.. రాజకీయ సమీకరణాలు.. కేడర్ అభిప్రాయాలు.. ఇతర విషయాలను పరిశీలనలోకి తీసుకున్న తర్వాత వీరి ముగ్గురి పోటీ గురించి అసలు విషయాలు బయటకు తెలుస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

అసెంబ్లీ ఫార్ములా రగడ...



ఒంగోలు : ఆంధ్రప్రదేశ్లో అధికార కూటమి ఇప్పుడు మరో కీలక రాజకీయ పరీక్షను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి సాధించిన విజయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలన్న లక్ష్యంతో కూటమి నాయకత్వం వ్యూహరచనకు పదును పెడుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన సుదీర్ఘ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.అమరావతిలో దాదాపు రెండు గంటల పాటు జరిగిన భేటీలో స్థానిక ఎన్నికల్లో కూటమి ఎదుర్కొనే ప్రధాన సవాళ్లపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశం కేవలం సీట్ల పంపకాలపై చర్చకే పరిమితం కాలేదన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు టీడీపీ?జనసేన మధ్య సమన్వయం ఎలా ఉండాలి? ఏ పార్టీకి ఏ ప్రాంతంలో బలం ఉంది? మిత్రపక్షాల మధ్య పోటీ కారణంగా ఓట్లు చీలకుండా ఎలా చూడాలి? అనే అంశాలే అసలు ఎజెండాగా కనిపిస్తున్నాయి.సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రధాన కారణాల్లో టీడీపీ, జనసేన మధ్య సమన్వయం ఒకటి. ఇప్పుడు అదే ఫార్ములాను స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అమలు చేయాలని నాయకత్వం భావిస్తోంది. అయితే స్థానిక ఎన్నికల స్వభావం అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నం. ఇక్కడ అభ్యర్థుల వ్యక్తిగత ప్రభావం, స్థానిక వర్గ సమీకరణాలు, కుటుంబ రాజకీయాలు, గ్రామస్థాయి సంబంధాలు, స్థానిక నాయకుల మధ్య పోటీ వంటి అంశాలు కీలకంగా మారతాయి. అందుకే రాష్ట్రస్థాయిలో కుదిరే అవగాహనను క్షేత్రస్థాయిలో అమలు చేయడం కూటమి నాయకత్వానికి అసలు సవాలుగా మారనుంది.ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేన మధ్య ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం కీలకంగా మారింది. ఏ ప్రాంతంలో ఏ పార్టీకి బలమైన కేడర్, సామాజిక ఆధారం, స్థానిక నాయకత్వం ఉందో అంచనా వేసి, అక్కడ ఆ పార్టీకి ప్రాధాన్యం ఇచ్చే విధానం తెరపైకి వస్తోంది.ఇది కేవలం సీట్ల సర్దుబాటు కాకుండా.. కూటమి ఓటు బ్యాంకును సమర్థంగా వినియోగించుకునే ప్రయత్నంగా చూడొచ్చు. ఒకే ప్రాంతంలో మిత్రపక్షాలు పరస్పరం పోటీ పడితే అధికార వ్యతిరేక ఓటుతో పాటు కూటమి ఓటు కూడా చీలిపోయే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాదాన్ని ముందుగానే అడ్డుకోవడమే సమన్వయ కమిటీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.పవన్ కళ్యాణ్తో సమావేశం అనంతరం చంద్రబాబు టీడీపీ ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ కావడం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక ఎన్నికల విషయంలో పార్టీ అంతర్గతంగా ఎలాంటి అసంతృప్తి తలెత్తకుండా చూడాలని చంద్రబాబు స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, ఆశావహులు అసంతృప్తికి గురైతే దాని ప్రభావం నేరుగా క్షేత్రస్థాయిలో పడే అవకాశం ఉంది. అందుకే వ్యక్తిగత ప్రయోజనాల కంటే కూటమి ప్రయోజనాలే ముఖ్యమని టీడీపీ నాయకత్వం స్పష్టం చేస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికలు కూటమికి కేవలం మరో ఎన్నిక కాదు. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ?జనసేన భాగస్వామ్యం క్షేత్రస్థాయిలో ఎంతవరకు బలపడిందో తేల్చే పరీక్ష కూడా. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కనిపించిన ఐక్యతను గ్రామస్థాయి రాజకీయాల్లో కొనసాగించగలిగితే కూటమి మరింత బలపడే అవకాశం ఉంటుంది.అయితే స్థానిక ఎన్నికల్లో వ్యక్తిగత ఆశలు, స్థానిక ఆధిపత్య పోటీలు, టికెట్ల కోసం పోటీ పెరగడం సహజం. ఈ విభేదాలను ఎంత సమర్థంగా పరిష్కరిస్తారన్నదే కూటమి విజయానికి కీలకంగా మారనుంది.మొత్తంగా చంద్రబాబు?పవన్ భేటీని చూస్తే.. స్థానిక ఎన్నికల్లో ఎవరు ఎన్ని స్థానాలు గెలుస్తారనే దానికంటే ముందుగా కూటమి భాగస్వామ్య పక్షాలు ఒకరినొకరు ఎంతవరకు సమన్వయం చేసుకుంటాయన్నదే అసలు రాజకీయ కథగా మారుతోంది. గ్రామస్థాయిలో ఈ సమన్వయం సక్సెస్ అయితే స్థానిక ఎన్నికల ఫలితాలు కూటమికి మరో పెద్ద రాజకీయ బలంగా మారే అవకాశం ఉంది.

గాడిన పడుతున్న ఆర్థిక వ్యవస్థ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుడ్ న్యూస్. ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్న ఆ రాష్ట్రం ఇప్పుడు గాడిలో పడుతుంది. చంద్రబాబు దార్శనీయకమైన పరిపాలన ఆ రాష్ట్రానికి ఆయువు పట్టు లాగా మారింది. ఆయన నాయకత్వంలో ఏపీ రాష్ట్రం అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తోంది. ఇప్పుడు ఏకంగా జాతీయ సగటును మించిపోయింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాకు జీఎస్టీ వసూళ్లు ఊరట కలిగించే విధంగా ఉన్నాయి. రాష్ట్రంలో పన్ను ఆదాయం పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక కార్యకలాపాలలో కదలిక కొనసాగుతోంది. ముఖ్యంగా 2026 సెప్టెంబర్ లో ఏపీ నెట్ జిఎస్టి వసూళ్లు జాతీయ వృద్ధి సగటును మించిపోయాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది.2026 సెప్టెంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ నెట్ జిఎస్టి వసూళ్లు 3,182.87 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది వసూళ్లు సెప్టెంబర్ నెలలో 2,789.50 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే వసూళ్ల వృద్ధి 14.1 సున్న శాతంగా నమోదయింది. ఇక ఇదే సమయంలో జాతీయస్థాయిలో పోస్ట్ సెటిల్మెంట్ నెట్ జిఎస్టి వృద్ధి రేటు సాగటు 8 శాతం గా ఉంది. అంటే జాతీయ సగటుతో పోల్చి చూస్తే ఏ అభివృద్ధి గణనీయంగా నమోదయింది.ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు పరిశీలిస్తే రాష్ట్ర నెట్ జిఎస్టి వసూళ్లు 19,635.49 కోట్లకు చేరుకున్నాయి. గత ఎడాది ఇదే కాలంలో 16,760.21 కోట్లుగా వసూళ్ళు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే ఏకంగా 18% వృద్ధి నమోదయింది. మొత్తం కమర్షియల్ ట్యాక్స్ వసూళ్లు కూడా సెప్టెంబర్ నాటికి 30,435.98 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే సమయానికి 25,892.92 కోట్లుగా ఉన్నది. గత ఏడాదితో పోల్చి చూస్తే వృద్ధిరేటు ఏకంగా 18% అధికంగా నమోదయింది.ఈ పెరుగుదలకు పన్ను చెల్లింపుల్లో మెరుగైన అనుసరణ.. కట్టుదిట్టమైన తనిఖీ.. రెవెన్యూ మానిటరింగ్.. ఆర్థిక కార్యకలాపాల విస్తరణ వంటివి కారణాలని అధికారులు చెబుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డేటా అనలటిక్స్.. యూపీఐ లావాదేవీల విశ్లేషణ.. ఐ జిఎస్టి రివర్సల్స్ డిస్కం ఆదారిత రిజిస్ట్రేషన్ వెరిఫికేషన్ వంటి చర్యలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడంతో ఆదాయం పెరిగిపోయింది.ప్రభుత్వ చర్యలు మాత్రమే కాకుండా.. వినియోగం.. వ్యాపార కార్యకలాపాలు.. పన్ను అనుసరణ వంటి అనేక అంశాలు కూడా జీఎస్టీ వసూళ్లకు దోహదం చేశాయని వాణిజ్య శాఖ అధికారులు చెబుతున్నారు. జాతీయస్థాయిలో సెప్టెంబర్ 2026 లో మొత్తం స్థూల జిఎస్టి వసూళ్లు కూడా 14.7% పెరిగాయి. మొత్తంగా 2.3 లక్షల కోట్లకు చేరుకున్నాయి. మొత్తంగా చూస్తే జిఎస్టి వసూళ్లలో ఏపీ నమోదు చేస్తున్న అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించే పరిణామం లాగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఇదే ధోరణి కొనసాగితే ఏపీ రాష్ట్రం ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధిస్తుంది. సమర్థవంతమైన నాయకత్వం.. ఆర్థిక అంశాలలో పొదుపు వల్ల ఈ స్థాయిలో వసూళ్లు సాధ్యమయ్యాయి. కాగా, ఏపీ ఖజానా ఇలా కావడం.. జగన్ కు మింగుడుపడని వార్త అని టీడీపీ నాయకులు అంటున్నారు.

డ్రగ్స్‌పై యుద్ధం..

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను డ్రగ్స్ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే 'ఈగల్ క్లబ్'లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ చైతన్య', విద్యాసంస్థల సమీపంలో 'సేఫ్ క్యాంపస్ జోన్', యువత కోసం 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో విద్యార్థులతో నెలకోసారి టౌన్ హాల్ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నివారణపై ఇతర రాష్ట్రాలతో సమన్వయం కోసం త్వరలో విశాఖపట్నంలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్ నిర్వహించాలని, సింథటిక్ డ్రగ్స్ నియంత్రణలో పంజాబ్ పోలీసుల అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ఒడిశా నుంచి గంజాయి రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో నిఘాను పటిష్ఠం చేశామని, డ్రోన్ల వినియోగాన్ని కూడా పెంచుతామని తెలిపారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు.

ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో పట్టుబడిన గంజాయి చాక్లెట్లు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చినట్లు గుర్తించామని, ఆయా రాష్ట్రాల అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తున్న 20 మెడికల్ షాపులను సీజ్ చేశామని, విజయవాడ, రాజమండ్రి నగరాల్లోని బ్లేడ్ బ్యాచ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. డ్రగ్స్ రవాణాను గుర్తించేందుకు 36 శిక్షణ పొందిన జాగిలాలను వినియోగిస్తున్నామని, రాపిడ్ డ్రగ్ డిటెక్షన్ కిట్లతో అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 192 మంది పాత నేరస్థులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

మీడియాకు స్పష్టంగా వివరించాలి

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని ఆదేశించారు. కర్మయోగి కార్యక్రమంలో భాగంగా మంత్రులు తమ శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. మోదీని 'రైట్ టైమ్– రైట్ ప్లేస్– రైట్ లీడర్'గా చంద్రబాబు అభివర్ణించారు. నరేంద్ర మోదీ కార్యక్రమాలపై నిరంతరం ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రధానిగా ఉన్నప్పటికీ అందరి అభిప్రాయాలను మోదీ వింటారని సీఎం అన్నారు. మంత్రులు కూడా ప్రజలు చెప్పే విషయాలను శ్రద్ధగా విని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నాయకుడు ప్రజల మాట వింటేనే ఎక్కువకాలం జనంలో ఉండగలరని పేర్కొన్నారు. కేబినెట్ నిర్ణయాలను కలెక్టర్లకు వివరించి క్షేత్రస్థాయిలో సమీక్షించాలని చెప్పారు.

స్వయం ఉపాధి సంఘాల వద్ద ఉన్న రూ.30,000 కోట్ల కార్పస్ నిధులను ప్రస్తావిస్తూ మిగిలిన గ్రూపులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. కుప్పంలో ఇజ్రాయెల్ సాంకేతికతతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలన్న తన ఆలోచనను గుర్తు చేసిన చంద్రబాబు, అదే సాంకేతికతను మోదీ గుజరాత్‌లో విజయవంతంగా అమలు చేయించారని తెలిపారు. కేబినెట్‌కు నలుగురు మంత్రులు గైర్హాజరైన అంశంపై మీడియా కథనాలను సీఎం ప్రస్తావించారు. అమాత్యులు రాకపోవడానికి కారణాలు తనకు తెలుసని, ఇకపై అన్ని విషయాలను మీడియాకు స్పష్టంగా వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

మరోవైపు సీఎం చంద్రబాబుతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. రాజధానిలో కేటగిరి-4, ఎండోమెంట్ భూముల అంశంపై చర్చించారు. వీటిపై స్పందించిన ముఖ్యమంత్రి భూములకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని నారాయణకు తెలిపారు.

ఓటర్ల జాబితాపై ప్రత్యేక డ్రైవ్

-మొదటిపేజీ తరువాయి

జూలై, 2026 వరకు ఇంటింటి పర్యటన చేశారు. మరణం, శాశ్వత నివాస మార్పు, బహుళ నమోదులు, ఆచూకీ తెలియకపోవడం, ఇతర కారణాల వల్ల మొత్తం 44.89 లక్షల మంది ఓటర్లు వారు ఇచ్చిన చిరునామాలలో కనబడలేదని నివేదించారు. బీఎల్ఓలు ఇంటింటికీ గణన పూర్తి చేసి తర్వాత 3.71 కోట్ల మంది ఓటర్లతో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాలను జూలై 31న రాష్ట్రంలో ప్రచురించారు. ఏ ఒక్క అర్హతగల ఓటరును విస్మరించకూడదనే ఈసీఐ నిబద్ధతలో భాగంగా, నోటీసు దశలో ఏస్?డీడీ ఓటర్లు / అనర్హులైన ఓటర్ల పునఃపరిశీలన, కొత్త ఓటర్లు / విస్మరించిన ఓటర్ల నమోదు కోసం ఒక ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టాలని కమిషన్ నిర్ణయానికి అనుగుణంగా దీనిని నిర్వహిస్తున్నట్లు సీఈవో వివేక్‌యాదవ్ చెప్పారు.

46.62 లక్షల ఓట్లు తొలగింపు

ఈ డ్రైవ్‌లో భాగంగా, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) రేపటి నుంచి, తొలగించబడిన 46.62 లక్షల మంది పేర్ల జాబితాలను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఆ ఓటర్ల స్థితిని పునఃపరిశీలిస్తారని వివేక్‌యాదవ్ ప్రకటించారు. ఈ దశలో ఏదైనా ఓటర్ పొరపాటున తొలగింపు జరిగితే వారికి ఫారం-6 నింపడానికి అవకాశం కల్పించి, సరైన పరిశీలన తర్వాత నిరంతర నవీకరణలో భాగంగా వారి పేరును ఓటర్ల జాబితాలో చేర్చుతామని వెల్లడించారు. నోటీసుల దశలో ఈనెల 6 నాటికి మరో 1,73,071 మంది ఓటర్లు అర్హులు కారని తేలిందని వివేక్‌యాదవ్ పేర్కొన్నారు. వీరికి ఈనెల 16న ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అర్హులు కారని చెప్పారు. తుది ఓటర్ల జాబితాను ఈనెల 16 న ప్రచురిస్తామన్నారు. జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1 , అక్టోబర్ 1 అనే నాలుగు అర్హత తేదీలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఏటా జనవరి ఒకటిని అర్హత తేదీగా పరిగణించి వార్షిక సారాంశ సవరణ జరుగుతుందని తెలిపారు. ఈనెల 16న తుది జాబితాలో పేరు లేని ఏ ఓటరైనా, తర్వాత అర్హత పొందిన ఏ వ్యక్తైనా నిరంతర నవీకరణ సమయంలో నమోదు కోసం ఫారం-6ను సమర్పించవచ్చునని వివేక్ యాదవ్ స్పష్టం చేశారు.

త్వరలో డీపీఆర్

-మొదటిపేజీ తరువాయి

అత్యాధునిక లైడార్ సర్వేను పూర్తి చేశామని, దీని ఆధారంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే తూర్పు డెల్టా ఆధునీకరణకు రూ.1,137 కోట్లు, సెంట్రల్ డెల్టా ఆధునీకరణకు రూ.1,268 కోట్లతో ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే పశ్చిమ డెల్టా అంచనాలను కూడా పూర్తి చేసి అందించాలని అధికారులను ఆదేశించారు.

డెల్టా పరిధిలోని కాలువలు, డ్రెయిన్లు, బండ్ లెవెల్స్, డీసిల్టింగ్ (పూడికతీత), లాకులు, షట్టర్ల ఆధునీకరణ పనులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా పూడికతో పూర్తిగా నిండిపోయిన సీ మౌత్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేపట్టేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు. ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, నరసాపురం, భీమవరం తదితర ప్రాంతాల్లో సముద్రంలో కలిసే ప్రధాన డ్రెయిన్ల పూడిక తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దశాబ్దాల కాలం నాటి శిథిలావస్థకు చేరిన లాకులు, అవుట్‌ఫాల్ స్లూయిజ్‌లకు మరమ్మతులు చేపట్టడం లేదా అవసరమైన చోట కొత్త వాటిని నిర్మించడంపై కార్యాచరణ ఉండాలని పేర్కొన్నారు.

అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు చర్యలు

సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను ఖరారు చేసే ముందు, స్థానిక నీటి సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధుల క్షేత్రస్థాయి అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలని ఐఐఎస్సీ టెక్నాలజీస్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఈ నివేదికలు పూర్తిగా సిద్ధమైన తర్వాత, వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నీటిపారుదల శాఖ సలహాదారులు వెంకటేశ్వరరావు, గోదావరి డెల్టా చీఫ్ ఇంజనీర్ (ఇజు), సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఇజు) ఐఐఎస్సీ టెక్నాలజీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కమల్ అమృత్ వాణి-279



స్వీకారశక్తిరేవాత్ర సంబంధస్య సుధా భవేత్।
దోషం వదతి యో హృద్యుః స్నేహం వర్ధయతే నరః ॥
తాత్పర్యం: మనిషి సంబంధాలను నిలబెట్టేది కేవలం ప్రేమ మాత్రమే కాదు,తప్పులను అంగీకరించే మనసు కూడా.మన లోపాన్ని ఎవరైనా సున్నితంగా సూచించినప్పుడు,దాన్ని అవమానంగా కాక ఆత్మవికాసానికి అవకాశంగా చూడాలి.అలాగే ఇతరుల తప్పులను చూపేటప్పుడు వారి మనసును గాయపరచకుండా చెప్పగలగాలి.అంగీకారం ఉన్న చోట అపార్థాలకు స్థానం తగ్గుతుంది.సంబంధాలలో నిజాయితీతో కూడిన పరస్పర స్వీకారం స్నేహాన్ని మరింత బలంగా, చిరస్థాయిగా నిలబెడుతుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫేజర్ 2కే26 జాతీయ స్థాయి వర్క్‌షాప్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 7

పులివెందుల జె.ఎన్.టి.యు ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫేజర్ 2కే26 పేరిట జాతీయ స్థాయి సాంకేతిక వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌ను ప్రస్తుత సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్ ఫర్ డ్రోన్ స్వార్మ్ టెక్నాలజీ అనే అత్యాధునిక అంశంపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా, పారిశ్రామిక నిపుణులుగా ఆమ్‌గ్రో ఆగ్రిటెక్ మేనేజింగ్ డైరెక్టర్ పి. వెంకట సందీప్ హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డ్రోన్ల రూపకల్పన, వాటి పనితీరులో కీలకమైన సెన్సార్లు, ఫ్లైట్ కంట్రోలర్లు, ఎలక్ట్రానిక్ స్పీడ్ కంట్రోలర్లు, మోటార్లు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానంపై విద్యార్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. భవిష్యత్తులో డ్రోన్





సాంకేతికత మరియు ఎంబెడెడ్ సిస్టమ్స్ రంగాలలో ఇంజనీరింగ్ విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 150 మందికి పైగా విద్యార్థులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈ.ఈ.ఈ విభాగాధిపతి మరియు కన్వీనర్ డాక్టర్ జె. శ్రీనివాసులు, కోఆర్డినేటర్లుగా డాక్టర్ ఆర్. సరేంద్ర, టి. ఓబులేసు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమిష్టి కృషి సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ

-పోలీసు ఉన్నతాధికారులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 7

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా పారదర్శకంగా అధికారుల సమిష్టి కృషి సమన్వయంతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ తనూజ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్ నందు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ,పోలీస్ సబ్ డివిషన్ అధికారి మురళీనాయక్ మరియు పోలీస్ సి. ఐ .మరియు ఎస్. ఐ లతో కలిసి త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా విధి విధానాల గురించి మరియు ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేసేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని వాటి కొరకు ఇప్పటినుండి





పటిష్టమైన ముందస్తు ప్రణాళికలతో పని చేయాలని గతంలో ఎన్నికల సమయంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుని ఉంటే వాటిని పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో ప్రతిభ చూపాలి

-రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు తపస్య జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపిక

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 07:



తపస్య జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి సన్నీ బాబు రాష్ట్రస్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. సెప్టెంబర్ 19న కడప జిల్లా ప్రొద్దుటూరులో నిర్వహించిన ఎంపిక పోటీల్లో సన్నీ బాబు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించాడు.ఈ నెల 11, 12 తేదీల్లో గుంటూరులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీల్లో ఇతడు ప్రాతినిధ్యం వహించనున్నాడు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ చంద్రప్రసాద్ రెడ్డి,ప్రిన్సిపల్ రవిశంకర్ రెడ్డి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.కరస్పాండెంట్,ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలోనూ విశేషంగా రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో సన్నీ బాబు ఉత్తమ ప్రదర్శన కనబరిచి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

ఉత్తమ వాలంటీర్‌గా విద్యార్థికి ఘన సత్కారం

-జిల్లా ఉత్తమ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ పవిత్ర

-విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 7



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ వాలంటీర్ పవిత్ర యోగివేమన యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఉత్తమ వాలంటీర్‌గా విద్యార్థికి ఘన సత్కారం లభించినది.జాతీయ సేవా వథకం లో సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, సమాజ సేవలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థి.పరిసరాల పరిశుభ్రత, మొక్కల నాటడం, రక్తదాన అవగాహన, ఆరోగ్య కార్యక్రమాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాలు తదితర కార్యక్రమాల్లో వాలంటీర్ గ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందుతాయని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ యు శ్రీనిత మాట్లాడుతూ, " నాట్ మీ బట్ యు " అనే ఎన్ ఎస్ ఎస్ నినాదానికి అనుగుణంగా సమాజ సేవలో పాల్గొన్న పవిత్ర ఉత్తమ వాలంటీర్ గ ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం సంతోషదాయకం అని తెలియజేశారు. ఇతర అధ్యాపక,అధ్యాపకేతర బృందం అభినందనలు అందజేశారు.

మెడికల్ క్యాంప్‌ను సందర్శించిన మారెడ్డి లతా రెడ్డిలి



-సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 7

సింహాద్రిపురంలో నిర్వహించిన బసవతారకం క్యాన్సర్ స్క్రీనింగ్ ఉ మెడికల్ క్యాంప్ బుధవారం చివరి రోజు కార్యక్రమాన్ని పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి పుప్పాల శ్రీధర్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బసవతారకం క్యాంప్ మేనేజర్ లక్ష్మణ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సులోచన రాణి, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రవణ కుమారి, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రశాంత్ తదితర వైద్యులు పాల్గొన్నారు.

గండి ఆలయ నిత్య అన్నదానానికి రూ.25,116 విరాళం

-దాత దంపతులకు ప్రత్యేక దర్శనం.. తీర్థప్రసాదాల అందజేత

గండి అక్టోబరు 7 (కదిలించే వార్త):

ప్రసిద్ధ గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్య అన్నదాన పథకానికి కొండప్పగారిపల్లె వాస్తవ్యులు గంగవరం కొండారెడ్డి, ఆయన ధర్మపత్ని సావిత్రమ్మ దంపతులు రూ.25,116 విరాళాన్ని అందజేశారు.దాత దంపతులు అందజేసిన విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి సి. విశ్వనాథ్, చైర్మన్ కల్లూరు వెంకటస్వామి స్వీకరించారు. అనంతరం దాత దంపతులకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.శాశ్వత నిత్య అన్నదాన పథకానికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ అధికారులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కార మార్గం

-ఇస్లాంపురం, చిన్న కొండారెడ్డి కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి :

-వైఎస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 7

పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురం, చిన్న కొండారెడ్డి కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న యూజీడీ స్టార్మ్ వాటర్ డ్రైనేజీ సమస్యలను వైఎస్ మనోహర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా బుధవారం కాలనీల్లో పర్యటించిన ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా యూజీడీ పనుల వల్ల రోడ్లలో ఏర్పడిన ఇబ్బందులు, వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు అవసరమైన స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థపై అధికారులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు.





ఈ కార్యక్రమంలో వట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, వట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, మాజీ వైస్ చైర్మన్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలి

-జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 7

సింహాద్రిపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తనయుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి ఉదారతతో ఒక ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు. ఈ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు ఈ వసతిని సద్వినియోగం చేసుకుని బాగా





చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ అనురాధ , ఎంపీడీఓ శ్రీనివాసుల రెడ్డి , ఎంఈఓలు ఖాదర్ బాషా , అరుణ కుమారి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిచంద్రా , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ

-కార్డు ద్వారా వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు: జిల్లా అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు

వేంపల్లె అక్టోబరు 7 (కదిలించే వార్త):



భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం వేంపల్లె మండలంలోని నాలుగు రోడ్ల కూడలిలో నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగానికి చెందిన 15 మంది కార్మికులకు సంఘం జిల్లా అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్డు కలిగిన కార్మికులకు ప్రమాదాలు, అనుకోని అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు సంఘం తరఫున వివిధ రకాల ఆర్థిక సహాయాలు అందే అవకాశం ఉంటుందని చెప్పారు.కార్మికుల కుటుంబాల్లో జరిగే వివాహాలకు రూ.20 వేల వరకు, ప్రసవ ఖర్చులకు రూ.20 వేల వరకు, ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో అంత్యక్రియల ఖర్చులకు రూ.20 వేల వరకు, సహజ మరణం సంభవించినప్పుడు రూ.60 వేల వరకు ఆర్థిక ప్రయోజనం లభిస్తుందని వివరించారు. మొత్తంగా వివిధ ప్రయోజనాల ద్వారా కార్మికులకు గరిష్ఠంగా రూ.80 వేల వరకు లబ్ధి చేకూరే అవకాశం ఉందన్నారు.భవన నిర్మాణ కార్మికులకు మరింత అండగా నిలిచేలా ప్రభుత్వం అదనపు సహాయ సహకారాలు అందించాలని రామాంజనేయులు కోరారు. ప్రమాదాలు, థర్డ్‌పార్టీ వల్ల కలిగే ఇబ్బందులు తదితర సందర్భాల్లో కూడా కార్మికులకు మెరుగైన రక్షణ, ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.అర్హులైన భవన నిర్మాణ కార్మికులు వివాహం, ప్రసవం, సహజ మరణం తదితర సంక్షేమ ప్రయోజనాల కోసం తమ పరిధిలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని లేబర్ శాఖ అధికారులు సూచిస్తున్నారని తెలిపారు. అయితే వేంపల్లె మండలంలోని కొన్ని సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం లేదని సిబ్బంది చెబుతున్నారని, దీనిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి కార్మికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని పలు సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్నప్పటికీ వేంపల్లె మండలంలో సౌకర్యం అందుబాటులో లేదని పేర్కొన్నారు.భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ ప్రయోజనాలు అందించేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వానికి సంఘం తరఫున రామాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం నాయకులు బాలాజీ, నాగేశ్వరరావు, భాషా, బాబా, ఫక్రుద్దీన్, శివ, శీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

తులసి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రామ్‌గోపాల్‌రెడ్డి



-పంచాయతీ సమస్యలు, ఈపీఎఫ్, పారిశుధ్యం, రైతుబజార్ ఇబ్బందులపై చర్చ

వేంపల్లె అక్టోబరు 7 (కదిలించే వార్త):

శాసనమండలి సభ్యుడు, సీనియర్ టీడీపీ నాయకుడు రామ్‌గోపాల్‌రెడ్డి బుధవారం వేంపల్లెలో రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా రామ్‌గోపాల్‌రెడ్డి వేంపల్లె మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బందితో పంచాయతీకి సంబంధించిన అపరిష్కృత సమస్యలపై చర్చించారు. అనంతరం సమీపంలోని తులసిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.వేంపల్లె గ్రామపంచాయతీ సిబ్బందికి గత 36 నెలలుగా అపరిష్కృతంగా ఉన్న ఈపీఎఫ్ సమస్య, పారిశుధ్య సమస్యలు, రైతుబజార్‌లో రైతులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. పంచాయతీ సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరంపై చర్చ జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు జి.వి.రమణ, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్.వి.రమేష్, పోతిరెడ్డి శివ, జనసేన నాయకులు హరీష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు సరే.. ఆడబిడ్డ నిధి సంగతేమిటి?

-డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు, నిత్యావసర ధరలు, మద్యం, అంగన్వాడీ--ఆశా వర్కర్ల వేతనాలపై తులసిరెడ్డి ప్రశ్నలు

వేంపల్లె అక్టోబరు 7 (కదిలించే వార్త):

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వట్ల రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో మహిళలకు ఇచ్చిన ఇతర హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ప్రకటించిన ఆడబిడ్డ నిధి పథకం కింద 19--59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చాయని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి 27 నెలలు గడిచినా ఈ పథకం అమలుపై ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. నవంబరు 1 నుంచి అయినా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని కోరారు.డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని ఇచ్చిన హామీని కూడా అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం రుణాలపై 12--13 శాతం వరకు వడ్డీ భారం పడుతోందని, దీనివల్ల మహిళా సంఘాలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు.బియ్యం, పప్పులు, వంటనూనెలు, మిర్చి, ఉల్లి, చక్కెర, ఆకుకూరలు, కూరగాయలు తదితర నిత్యావసర సరుకుల ధరలు సామాన్య కుటుంబాలకు భారంగా మారాయని తులసిరెడ్డి అన్నారు. ధరలను నియంత్రించి మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు.రాష్ట్రంలో మద్యం విక్రయాలు, బెల్ట్‌షాపులపై కూడా ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. మద్యం కారణంగా కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ బెల్ట్‌షాపులను అరికట్టాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయాలకు గౌరవ వేతనాలు తక్కువగా ఉన్నాయని తులసిరెడ్డి పేర్కొన్నారు. వారికి నెలకు రూ.26 వేల కనీస వేతనం అందించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించి అమలు చేయాలని కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల గౌరవ వేతనాన్ని కూడా రూ.26 వేలకు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మహిళా సాధికారతపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఆడబిడ్డ నిధి, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు, నిత్యావసర ధరల నియంత్రణ, మద్యం నియంత్రణ, అంగన్వాడీ--ఆశా వర్కర్ల వేతనాల పెంపు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని కోరారు



వేంపల్లెలో దసరా ఉత్సవాల ఆహ్వాన పుస్తకాల ఆవిష్కరణ

-11 నుంచి 21 వరకు శ్రీ వాసవి శరన్నవరాత్రి ఉత్సవాలు

వేంపల్లె అక్టోబరు 7 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 2026 దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన ఆహ్వాన పుస్తకాలను బుధవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ముందుగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆహ్వాన పుస్తకాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆవిష్కరించారు. ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పది రోజుల పాటు వాసవి మాత వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20వ తేదీ రాత్రి వాసవి మాత గ్రామోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. వివిధ వేషధారణలు, మంగళ వాయిద్యాలు, కనక తప్పెట్లు, బాణసంచా, విద్యుత్ దీపాలంకరణల నడుమ గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతిరోజూ శ్రీ వాసవి కళ్యాణ మండపంలో సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. దసరా ఉత్సవాల వివరాలు, విశిష్టత, ఆధ్యాత్మికత, సాంస్కృతిక సంప్రదాయాలతో పాటు అమ్మవారి అలంకారాల వివరాలను భక్తులకు, ప్రజలకు చేరువ చేసేందుకు ప్రత్యేక పుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు.ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారీ స్వాగత ముఖద్వారాలు, పందిర్లు, ఆలయంలో విద్యుత్ దీపాలంకరణతో పాటు ఇతర ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి

-విద్యార్థులతో ముఖాముఖి.. క్యాంపస్ సమస్యలపై యాజమాన్యంతో చర్చ

వేంపల్లె అక్టోబరు 7 (కదిలించే వార్త):

ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి బుధవారం ఆర్‌జీయూకేటీ--ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, క్యాంపస్‌లోని విద్యా సదుపాయాలు, మెస్‌లో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్యాంపస్‌లోని సదుపాయాలు, మెస్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.అనంతరం డైరెక్టర్ కార్యాలయంలో విశ్వవిద్యాలయ యాజమాన్యంతో ఎమ్మెల్సీ సమావేశమయ్యారు. క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయప్రకాశ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి క్యాంపస్‌కు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా అసంపూర్తిగా ఉన్న ఆడిటోరియం నిర్మాణ పనులను పూర్తి చేయడం, క్యాంపస్ ఆసుపత్రికి అవసరమైన మందులు సమకూర్చడం, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పెండింగ్ సమస్యలను వివరించారు.ఈ సమస్యలపై ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. క్యాంవస్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి వరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, క్యాంపస్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డికి డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయప్రకాశ్ కృతజ్ఞతలు తెలిపారు.





రోడ్డుపై నీరు పట్టే సమయంలో ఇబ్బందులు

-ఉదయం వేళల్లో వాహనదారులు, విద్యార్థులకు తప్పని ఇక్కట్లు..

అధికారుల దృష్టికి సమస్య

వేంపల్లె అక్టోబరు 7 (కదిలించే వార్త):

వేంపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కడప మెయిన్ రోడ్డులో జరుగుతున్న అభివృద్ధి, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నూతన సిమెంట్ రోడ్డు నిర్మించారు. అయితే సిమెంట్ రోడ్డు క్యూరింగ్ కోసం ఉదయం వేళల్లో రోడ్డుపై నీరు పట్టడంతో వాహనదారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ వార్డు సభ్యుడు అంజి తెలిపారు.సిమెంట్ రోడ్డుకు క్యూరింగ్ చేసేందుకు ఉపయోగించే నీటి ట్యాంకర్‌ను రోడ్డుకు ఒకవైపు నిలిపి నీరు పట్టడం వల్ల వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా ఉదయం 10.30 గంటల సమయంలో నీరు పట్టడంతో రద్దీ ఎక్కువగా ఉండి వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.సిమెంట్ రోడ్డుకు క్యూరింగ్ చేయడం అవసరమే అయినప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉదయం 5 గంటల సమయంలోనే నీరు పట్టేలా కాంట్రాక్టర్‌కు అధికారులు సూచించాలని అంజి కోరారు.వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా వేంపల్లె సీఐ, పోలీసు అధికారులు, ఆర్‌అండ్‌బీ అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. క్యూరింగ్ పనుల సమయాన్ని మార్చి పాఠశాల విద్యార్థులు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా బైక్ ర్యాలీ



రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 7

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయచోటి పట్టణంలో కూటమి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రాయచోటి ఎన్ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ శివాలయం మీదుగా బంగ్లా సర్కిల్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు . ర్యాలీలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీకిలి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ గారి ప్రజాసేవను కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన కోసం ప్రధాని నరేంద్ర మోదీ గారు అందిస్తున్న సేవలను గుర్తుచేసుకుంటూ కూటమి శ్రేణులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో రాయచోటి పట్టణంలో బైక్ ర్యాలీ సందడిగా ఏర్పడిందని తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ గారి ప్రజాసేవా ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ఆయన అందిస్తున్న సేవలకు కూటమి శ్రేణులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షులు బోనుమల్ల ఖాదర్ వలీ. సుబ్బయ్య నాయుడు. బిజెపి నాయకులు శివగంగ రెడ్డి. రేపన శివప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుం



అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



రాయచోటి: కదిలించే వార్త అక్టోబర్ 7

అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాయచోటిలోని అవని మరియు సంగీత పాఠశాలల్లో అగ్ని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్ని ప్రమాదాలకు ప్రధాన కారణాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో సురక్షితంగా బయటపడే విధానం తదితర అంశాలను వివరించారు. అలాగే విద్యుత్ ప్రమాదాలు, గ్యాస్ సిలిండర్/వంటగది మంటలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండటంతో పాటు, తమ కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రజలకు కూడా భద్రతా చర్యలపై అవగాహన కల్పించాలని అగ్నిమాపక అధికారి ఎం వెంకట్రాంరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.





హరహర పుత్రునికి ప్రత్యేక పూజలు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 7



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ దగ్గర ఎక్స్పోజర్ అవగాహన

-వేస్ట్ చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చాలి...సంబేపల్లి ఎంపీడీవో వెంకట శివారెడ్డి



రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 7

ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ దగ్గర ఎక్స్పోజర్ అవగాహన కార్యక్రమాన్ని కమిషనర్ పంచాయతీ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు బుధవారం సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్ లతో నారాయణరెడ్డి పల్లెలోని ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ నందు ఎక్స్పోజర్ విజిట్ అవగాహన కార్యక్రమాన్ని సంబేపల్లి ఎంపీడీవో వెంకట శివారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త ఏ విధంగా వేరుచేసి తద్వారా వచ్చిన వేస్ట్ ను సేంద్రియ ఎరువుగా మార్చుకొని తయారు తయారు చేసే అంశంపై అందరికీ అవగాహన కల్పించి అన్ని గ్రామ పంచాయతీల్లో సేంద్రియ ఎరువులను తయారుచేసి తద్వారా గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంపొందించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , డిడిఓ వెంకట ముని రెడ్డి వెంకట శివ కుమార్ రెడ్డి డివ్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ జిఎన్డబ్ల్యు డివ్యూటీ ఎంపీడీవో నంద కిషోర్ పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అంకాళమ్మ దేవస్థాన దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలకు తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆహ్వానం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 7 అక్టోబర్



తిరుపతి పాత రేణిగుంట రోడ్డులోని శ్రీ అంకాళమ్మ దేవస్థానంలో జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ప్రతినిధులు, నిర్వాహకులు తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా అందజేసి ఆహ్వానించారు. ఈ మహోత్సవాలకు భక్తులందరూ విశేష సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఉత్సవాలు ఘనంగా విజయవంతం కావాలని ఆకాంక్షించారు

అనుమానాస్పద వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వద్దు

-పులివెందుల పట్టణంలో లాడ్జీల తనిఖీలు





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 7

అనుమానాస్పద వ్యక్తులకు మరియు సరైన వివరాలు అందించని వారికి ఆశ్రయం కల్పించవద్దని లాడ్జి నిర్వాహకులకు పోలీస్ అధికారులు తెలియజేశారు. జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పులివెందుల డి.ఎస్పీ బి. మురళి నాయక్ పర్యవేక్షణలో చక్రాయపేట, సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు హుస్సేన్, ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పులివెందుల పట్టణంలోని వలు లాడ్జీలను తనిఖీ నిర్వహించారు. వీటిలో భాగంగా లాడ్జీలలో బస చేస్తున్న వ్యక్తుల వివరాలు, రిజిస్టర్ల నిర్వహణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పరిశీలించారు. లాడ్జీ నిర్వాహకులు అతిథుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు లాడ్జి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తింపు ఇస్తాం

-వైఎస్ఆర్సీపీ ఐడి కార్డులను పంపిణీ

-మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి



వేముల కదిలించే వార్త అక్టోబర్ 7

వైయస్సార్సీపి పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తను గుర్తిస్తామని, రానున్న స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలలో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని వేముల మండల సీనియర్ వైసీపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారంవేముల మండలం నల్లచెరువుపల్లి, కొండ్రెడ్డిపల్లి,నారేవల్లి గ్రామాల కి చెందిన వైఎన్ఆర్సీపీ ఐడి కార్డులను పంపిణీ చేసిన మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి ,వేముల మాజీ జడ్పీటీసీ కోకటం వెంకట బయవు రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి ,మాజీ సర్పంచ్ వర్ర నారాయణ రెడ్డి ,ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు వర్ర లక్ష్మిరెడ్డి ,యువ నాయకులు రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి ,సీనియర్ నాయకులు చిన్న జనార్ధన్ రెడ్డి ,రాజ రెడ్డి , శివ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రైతుల పొలాల కు దారి సమస్యను పరిష్కరించాలని

-సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా
-మావులూరి విశ్వనాథ్
-అన్నమయ్య జిల్లా కార్యదర్శి
రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 7





రైతుల పొలాలకు దారి చూపాలని రాయచోటి ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం. సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ చిన్నమండెం మండలం బలిజవల్లి రైతులకు పొలాల వద్దకు పోవడానికి దారిని లేకుండా చేయడం చాలా దారుణం అన్నారు చాయి బండ చెరువు కింద ఉన్నటువంటి రైతు పొలాలకు దారి లేకుండా చేశారని ఆయన అన్నారు ఈ సమస్య పైన అధికారుల దృష్టికి రైతులు ఎన్నోసార్లు తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని రైతులు వాపోయారు అని ఆయన అన్నారు. కొన్ని వందల సంవత్సరాల నుండి ఉన్న దారిని కొంతమంది కబ్జా చేసి మిగతా రైతులను ఇబ్బందులు పాలు చేయడం చాలా అన్యాయమని అన్నారు ఇప్పటికైనా వెంటనే రైతుల పొలాల వద్దకు పోవడానికి దారిని కొలిపించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేసి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం ఆర్డిఓ శ్రీనివాస్ గారికి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం సుజాత రైతులు రజిని చలపతి విశ్వనాథం నాగరాజా సుహాసిని రత్నమ్మ భారత రైతులు పాల్గొన్నారు

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 7 అక్టోబర్



తిరుపతిలో నగరంలోని వలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ బుధవారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. కృష్ణాపురం ఠానా, చింతకాయల వీధి, రామచంద్ర పుష్కరిణి, నిమ్మకాయల వీధి, గాంధీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. మురుగు కాలువల పరిస్థితి, చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. పారిశుద్ధ్య పనుల్లో ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా చూడాలని, నిత్యం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ వర్యటనలో కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి మరియు సిబ్బంది ఉన్నారు.

ఢిల్లీకి చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

-విమానాశ్రయంలో కూటమి ఎంపీల బృందంతో కలసి స్వాగత పలికిన
చిత్తూరు ఎంపీ ప్రసాదరావు
చిత్తూరు జిల్లా కదిలించే వార్త 7 అక్టోబర్



చిత్తూరు జిల్లా ఎంపీ ప్రసాదరావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు ఏపీ కూటమి ఎంపీల బృందంతో కలసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ...

-రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటన

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఢిల్లీ పర్యటన రాష్ట్రానికి మేలు చేసే పర్యటనేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలతో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, సంస్థల విషయంలో సానుకూల ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతుందని తెలిపారు. కూటమి ఐక్యతకు నిదర్శనం విమానాశ్రయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీలు కలిసి ముఖ్యమంత్రికి స్వాగతం పలకడం కూటమి ఐక్యతకు, సమన్వయానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల సమగ్రాభివృద్ధి విషయంలో కేంద్ర సహకారం కోరే విషయంలో ఎంపీలందరం ఐక్యంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

-చిత్తూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ముఖ్యమంత్రి దృష్టికి చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మ్యాంగో బోర్డ్ ఏర్పాటు ప్రతిపాదన వంటి పెండింగ్ అభివృద్ధి అంశాలు, కేంద్ర సహకారం అవసరమైన ప్రాజెక్టులను తీసుకెళ్తామని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా మదనపల్లెలో శంకుస్థాపన చేసిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు కేంద్రం నుండి మరింత సహకారం అందించేలా కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన విజయవంతం కావాలని, రాష్ట్రానికి మరిన్ని మంచి ఫలితాలు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.

వైద్య అధ్యాపకులకు మూడు రోజుల నిరంతర వైద్య విద్య కార్యక్రమం. డాక్టర్ మనోహర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 7 అక్టోబర్



తిరుపతిలో ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు ఆధ్వర్యంలో వైద్య అధ్యాపకులకు నిరంతర వైద్య విద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.ఎం.సి. వెల్లూరు వారి సౌజన్యంతో 06 ఆరవ బి.సి.ఎం.ఇ. కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు కో-ఆర్డినేటర్‌గా డా శ్రీహరి రావు నియమించారు.వైద్య అధ్యాపకులు నిరంతరము వైద్య విద్యలో వచ్చే మార్పులను గమనించి తమ ప్రావీణ్యాలను పెంచుకోవాలన్నారు. అప్పుడే పేద రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించవచ్చునని అన్నారు. వైద్య విద్య అభ్యసించే వైద్య విద్యార్థులకు ఉత్తమమైన వైద్య విద్యను అందించవచ్చునని తెలిపారు.రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా బి. మనోహర్ మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించేటప్పుడు, కొత్త కొత్తగా వస్తున్న వైద్య రంగంలోని మార్పులను, ఎప్పటికప్పుడు వైద్య విద్యార్థులకు, మెలుకువలు తెలియపరచినట్లయితే రోగులకు మెరుగైన వైద్యం అందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరంతర వైద్య విద్య నోడల్ అధికారి డా. ఏఎస్ కిరీటి, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి, డాక్టర్ సిరిగిరి సునీత, వైద్యులు, వైద్య అధ్యాపకులు, పీజీ వైద్య విద్యార్థులు, ఫ్యాకల్టీ, ఎం.ఇ.యు. తదుతరులు పాల్గొన్నారు.

ఐసీఎస్ఈ జిమ్నాస్టిక్స్ నేషనల్స్‌లో హెచ్‌పీఎస్‌కే విద్యార్థుల సత్తా

కడప అక్టోబర్ 7 కదిలించే వార్త



ఐసీఎస్ఈ జిమ్నాస్టిక్స్ నేషనల్స్‌లో ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడప (హెచ్ పి ఎస్ కే) విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కర్ణాటకలో నిర్వహించిన అండర్-19 అక్రోబాటిక్స్ విభాగంలో మొత్తం 13 పతకాలు -- 2 స్వర్ణ, 6 రజత, 5 కాంస్య పతకాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. పురుషుల జంట విభాగంలో షోయబ్ హుస్సేన్, సదా సఫా స్వర్ణ పతకం సాధించారు. మిక్స్‌డ్ పెయిర్ విభాగంలో సుహైల్ అహ్మద్, యుహానా తబస్సుమ్ రజత పతకం కైవసం చేసుకున్నారు. పురుషుల గ్రూప్ విభాగంలో హేమంత్, తరుణ్, రోహన్, మోహనేష్ రజత పతకం సాధించారు. మహిళల జంట విభాగంలో వైష్ణవి, నిర్విక కాంస్య పతకం సాధించగా, మహిళల ట్రియో విభాగంలో నిహిరా, వేద, మోక్షిత కాంస్య పతకం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అద్భుత విజయాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది. జిమ్నాస్టిక్స్ కోచ్ అలీం బాషాను ప్రత్యేకంగా ప్రశంసించింది. క్రీడా రంగంలో విద్యార్థులు రాణించేందుకు నిరంతరం ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ అమిత్ సింగ్కు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీకి ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలి

-అక్రమ లేఅవుట్లపై కఠినంగా వ్యవహరించాలి.. సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి
వేంపల్లె అక్టోబరు 7 (కదిలించే వార్త):





వేంపల్లె గ్రామపంచాయతీకి ఆదాయం పెరిగేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో సుబ్బయ్యతో కలిసి పంచాయతీ సమస్యలపై ఆయన ఆరా తీశారు.పంచాయతీ సిబ్బందికి సంబంధించిన ఈపీఎఫ్, అరియర్స్, జీతాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో పనిచేసిన కొందరు అధికారుల వల్ల పంచాయతీకి జమ కావాల్సిన నిధులు సక్రమంగా జమ కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని అధికారులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాంగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు.పంచాయతీ వరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన అక్రమ లేఅవుట్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. నిబంధనల ప్రకారం లేఅవుట్లను క్రమబద్ధీకరించి పంచాయతీకి రావాల్సిన వన్నులు, ఇతర ఆదాయాలను రాబట్టాలని అన్నారు. అక్రమ లేఅవుట్లపై చర్యలు చేపట్టడం ద్వారా పంచాయతీకి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు.పంచాయతీకి సంబంధించిన సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పంచాయతీ ఆదాయ వనరులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకోవాలని సూచించారు.పంచాయతీకి ప్రజలు చెల్లించే పన్నుల విషయంలో పారదర్శకత పాటించాలని, ప్రతి చెల్లింపునకు రశీదు తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. పంచాయతీ ఆస్తులు, పార్కులు, స్టేడియం తదితర వనరుల ద్వారా వచ్చే ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పంచాయతీ అభివృద్ధి కోసం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, పంచాయతీ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం లను విమర్శించే అర్హత రోజాకు లేదు ఎమ్మెల్యే శ్రీనివాసులు

తిరుపతి కదిలించే వార్త 7 అక్టోబర్



తిరుపతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లపై రోజా ఆరోపణలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఖండించారు. రాష్ట్రంపై పది లక్షల కోట్ల అప్పు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టీ వెళ్లినా సూపర్ సిక్స్ అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు, పవన్ కళ్యాణ్ లకు దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతిపక్షాలను నామినేషన్ వేయనికుండా అడ్డుకుని ఏకపక్షంగా గెలుపు ప్రకటించుకున్న నీచ చరిత్ర రోజా మరిచిపోయినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. సంక్షేమం, అభివృద్ధికి నమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు సీఎం, డిప్యూటీ సీఎం లు కృషి చేస్తున్నారు. దీనితో వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుని బ్యాలెట్ పేపర్ తో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. యువతకు ఉపాధి కలిసేలా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహించి 16వేల టీచర్ పోస్ట్ లు భర్తీ చేసిందని ఆయన గుర్తు చేశారు. తాజాగా 166 గ్రూప్ వన్ పోస్టులతో పాటు మరో 86 పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన చెప్పారు. కల్తీ నెయ్యికి పాల్పడి అడ్డంగా దొరికిపోయినా వైసీపీ నాయకులు సిబిఐ చార్జిషీట్ పేరుతో అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. త్వరలోనే కల్తీ నెయ్యి అసలు సూత్రధారుల పని సీబీఐ పడుతుందని ఆయన అన్నారు. అలాగే 2019- 2024లో జరిగిన లిక్కర్ స్కాంలో అన్ని వేళ్లు తాడేపల్లి ప్యాలెస్ నే చూపిస్తుంటే భయపడి పారదర్శకంగా మద్యం పాలసీని అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు పై రోజా విమర్శలు దొంగే దొంగ అన్నట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. వైసీపీ పాలనలో ఉద్దానం కిడ్నీ బాధితులను ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. కుప్పంకు హంద్రీ నీవా నీళ్లు ఇచ్చామని రోజా చెప్పడం క్రెడిట్ చోరికి పాల్పడటమేనని ఆయన ఆరోపించారు. పులివెందులకు నీళ్లు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమను వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసుంటే వలసలు ఎందుకు ఉంటాయని ఆయన ప్రశ్నించారు. ఆడుదాం ఆంధ్రా స్కాంలో పీకల్లోతు కూరుకుపోయిన రోజా త్వరలోనే శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్ళడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

యువత భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం భరోసా

-పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్.. యువతకు నైపుణ్య శిక్షణ
-టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి
వేంపల్లె అక్టోబరు 7 (కదిలించే వార్త):



రాష్ట్రంలోని యువత భవిష్యత్‌కు టీడీపీ కూటమి ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, నిరుద్యోగ యువత సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్ తదితర పీజీ కోర్సులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఉన్నత విద్యను ప్రోత్సహించే దిశగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తోందని తెలిపారు.రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలు, పెట్టుబడులను ప్రోత్సహించడంతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం

25 ఏళ్లుగా నిరంతర ప్రజాసేవ అందిస్తానని అప్పుడు ఊహించలేద ప్రధాని మోదీ అన్నారు. ప్రజా ఆశీర్వాద బలమే తనను ఇంతకాలం నడిపించిందని పేర్కొన్నారు. ప్రజలు అందించిన నిరంతర ఆశీస్సులు, విశ్వాసం వల్లే తాను ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆశీస్సులు అందించిన దేశ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. ప్రజలు, భగవంతుడి ఆశీస్సులతో దేశానికి మరింత సేవ చేస్తానన్నారు. ప్రభుత్వా ధినేతగా 25 ఏళ్ల నిరంతర ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సం దర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తన రాజకీయ ప్రయాణాన్ని, ప్రజలతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

2001లో గుజరాత్ సీఎంగా తొలి అడుగు

2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసిన రోజులను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. అప్పటివరకు ఎన్నుకోబడిన పదవిలో పనిచేసిన అనుభవం తనకు లేకపోయినా, ప్రజా జీవితంలో కీలక బాధ్యతలు చేపట్టాల్సి వచ్చిందని చెప్పారు. అప్పట్లో 25 ఏళ్ల పాటు ప్రభుత్వాధినేతగా కొనసాగుతానని తాను ఊహించలేదని మోదీ తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా వరుసగా పలు పర్యాయాలు పనిచేసిన తర్వాత 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి వరుసగా మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా కొనసాగుతున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో సాధించిన ప్రతి విజయానికి ప్రధాన కారణం ప్రజలేనని స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నా, అందులో కోట్లాది భారతీయుల విశ్వాసం కీలక పాత్ర పోషించిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన లక్షలాది కార్యకర్తల శ్రమ కూడా తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని పాలనకు మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగినట్లు తెలిపారు.

'ప్రతి అనుభవం ఓ పాఠమే'

25 ఏళ్ల ప్రస్థానాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే తనలో



మొదట కలిగే భావన కృతజ్ఞతేనని ప్రధాని అన్నారు. తన జీవితంలో ఎదురైన ప్రతి వ్యక్తి, ప్రతి సంఘటన ఏదో ఒక విషయాన్ని నేర్పిందని చెప్పారు. తనను గెలిపించినవారు వినయంగా ఉండటం నేర్పారని, ఓటమి లేదా ఎదురుదెబ్బలు తిరిగి నిలబడే శక్తిని ఇచ్చాయని మోదీ పేర్కొన్నారు. శ్రేయోభిలాషులు ప్రోత్సహించగా, విమర్శకులు తనను తాను లోతుగా పరిశీలించుకునే అవకాశం కల్పించారని చెప్పారు. తనకు మద్దతు ఇచ్చినవారు విశ్వాసం శక్తిని తెలియజేస్తే, తనను వ్యతిరేకించినవారు ప్రజాస్వామ్య బలాన్ని అర్థం చేసుకునేలా చేశారని వివరించారు. 25 ఏళ్ల ప్రస్థానం కేవలం గతాన్ని గుర్తుచేసుకునే సందర్భం కాదని ప్రధాని స్పష్టం చేశారు. భవిష్యత్తు కోసం కొత్త సంకల్పాన్ని పునరుద్ఘాటించాల్సిన సమయమని అన్నారు.

'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'

తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదని మోదీ అన్నారు. దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారని చెప్పారు. తమను తాము 'దేశ సేవకులు, మానవాళికి సేవ చేసే సేవకులు'గా భావిస్తూ పనిచేస్తున్న ప్రతి స్వయంసేవకుడు, కార్యకర్తకు గౌరవంగా నమస్కరిస్తున్నట్లు తెలిపారు. దేశ సేవలో వారి నిబద్ధతను కొనియాడారు. వేదాల నుంచి స్వామి వివేకానంద వరకు గొప్ప ఆలోచనలను నిరంతరం ఆచరిస్తూ వచ్చిన భారతదేశం తనకు సేవ చేసే శక్తిని అందిస్తోందని ప్రధాని అన్నారు. వేల ఏళ్ల సాంస్కృతిక వారసత్వం ఉన్న దేశానికి సేవ చేసే అవకాశం లభించడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. మానవత్వంపై ప్రపంచానికి విశ్వాసం కల్పించిన భారతదేశానికి సేవ చేస్తున్న సమయంలో తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదన్నారు.

వికసిత్ భారత్ కోసం లక్ష్యాలు

ఒకప్పుడు మనకు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేదని, ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ వేగాన్ని ఇక ఎవరూ ఆపలేరన్నారు. భారత తయారీ విమానాల గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు త్వరలో వస్తుందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌ను సాధించాలనే లక్ష్యంపై ఎలాంటి సందేహం లేదని మోదీ స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యున్నత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టడం. ప్రపంచంలోనే అత్యున్నత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టడం, విభిన్న రంగాలలో దేశాన్ని స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రపంచ ఉత్పాదక రంగానికి భారతదేశాన్ని ప్రధాన కేంద్రంగా మార్చడం. ప్రతిష్టాత్మక ఒలింపిక్ క్రీడలను భారతదేశంలో విజయవంతంగా నిర్వహించడం వంటివి కూడా సాధిస్తామని తెలిపారు. అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త శిఖరాలను అధిరోహించడం కూడా చేస్తామని వివరించారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

అంతకు ముందు 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా దిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విఘ్నహర్త ఆశీస్సులతో అందరికీ మేలు జరగాలని, దేశం

దిల్లీలో కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

దేశ రాజధాని దిల్లీలోని సీమాపురిలో ఐదంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో గర్భిణి, ఒక చిన్నారి ఉండడం స్థానికంగా అందర్నీ కలచివేస్తుంది. మరో ఎనిమిది మంది ఈ ప్రమాదంలో గాయపడ్డారు. పలువురు భవన శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో భవనం పక్కనే ఉన్న ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనాస్థలంలో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో కొంతమందిని సురక్షితంగా బయటకు తీశారు. దిల్లీలో నిన్న సంభవించిన భూ ప్రకంపనలు కారణంగానే భవనం కూలి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

కాగా, ఇటీవలే దిల్లీలోని సత్యానికేతన్ ప్రాంతంలో బాలుర పీజీ భవనం కుప్పకూలి ఏడుగురు మృతి చెందిన ఘటన మరువకముందే మరో భవనం కుప్పకూలడం భద్రతా వైఫల్యాలను మరోసారి బట్టబయలు చేసింది.

యూపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆరాధన మిశ్రా

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కీలక మార్పులు చేపట్టింది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా అజయ్ రాయ్ స్థానంలో బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన ఆరాధన మిశ్రా మోనాను అధిష్ఠానం నియమించింది. రాష్ట్రంలో చేజారిన బ్రాహ్మణ ఓటు బ్యాంకును తిరిగి దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. అయితే, దశాబ్దం క్రితం విఫలమైన పాత వ్యూహాన్నే కాంగ్రెస్ పునరావృతం చేస్తోందన్న విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. గతంలో 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ ఇటువంటి వ్యూహాన్నే అనుసరించింది. అప్పటి ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సూచన మేరకు, బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన షీలా దీక్షిత్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా రంగంలోకి దింపింది. రాష్ట్ర జనాభాలో దాదాపు 10 నుంచి 12 శాతం ఉన్న బ్రాహ్మణ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటే పార్టీకి పూర్వవైభవం లభిస్తుందని అప్పట్లో అంచనా వేసింది. అయితే, ఆ ప్రయోగం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోగా, తీవ్రంగా బెడిసికొట్టడంతో కాంగ్రెస్ కేవలం ఏడు స్థానాలకే పరిమితం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం మరోసారి అదే బాటలో పయనిస్తున్న కాంగ్రెస్‌కు, ఈసారి మిత్రపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నుంచే సవాళ్లు ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ తన 'పీడీఏ' (పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్) నినాదాన్ని మరింత విస్తృతం చేశారు. పీడీఏలోని 'పి' అంటే 'పండిట్' (బ్రాహ్మణులు) అని కూడా అర్థం చెబుతూ ఆ సామాజికవర్గ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం బ్రాహ్మణులను విస్మరిస్తోందని ఆయన నిరంతరం విమర్శలు గుప్పిస్తున్నారు.



ఎన్నికల కమిషనర్ల నియామకాల తీర్పు రికాల్‌పై పిటిషన్

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకానికి సంబంధించిన 2023 చట్టంపై దాఖలైన పిటిషన్ల విషయంలో సుప్రీంకోర్టులో కీలక పరిణామం జరిగింది. ఈ అంశంపై సెప్టెంబర్ 23న వెలువడిన భిన్నమైన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, సీజేఐలతో కూడిన కమిటీ చేసే సిఫార్సుపై సీఈసీ, ఈసీల నియామకాలను రాష్ట్రపతి చేస్తారని 2023 మార్చి 2న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. సీజేఐ బదులు కేంద్ర మంత్రికి అవకాశమిస్తూ ఆ ఏడాది డిసెంబరులో పార్లమెంటులో చట్టాన్ని రూపొందించడంతో దాని రాజ్యాంగబద్ధ చెల్లుబాటును పలువురు సవాల్ చేశారు. ఈ పిటిషన్లను విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించాలా? అనే అంశంపై సెప్టెంబర్ 23న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే ఈ అంశంపై ఇద్దరు న్యాయమూర్తులు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. ఫలితంగా భిన్నమైన తీర్పులు వెలువడ్డాయి.

భిన్న తీర్పులు

ఈ కేసును మరింత విస్తృతమైన రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేయాలని కేంద్రం కోరింది. అయితే జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ అభ్యర్థనను తిరస్కరించారు. ఎంపిక కమిటీలో ఒక క్యాబినెట్ మంత్రిని చేర్చడం వల్ల దాని తటస్థ స్వరూపం పోతుంది. 2023 చట్టం కార్యనిర్వాహక వర్గానికి ఎక్కువ అధికారాన్ని కట్టబెడుతుందని అభిప్రాయపడ్డారు. విపక్ష నేత ఉనికి నామమాత్రం అవుతుందని, కమిటీలో ఆయనను చేర్చిన ఉద్దేశం అలంకారప్రాయంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. కానీ, జస్టిస్ దత్తా వ్యాఖ్యను వ్యతిరేకిస్తూ, కేంద్ర వాదనను జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ మాత్రం ఏకీభవించారు. ఆర్టికల్ 145(3) ప్రకారం ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనం అధికారికంగా నిర్ణయించాల్సి ఉంటుందని



తెలిపారు. దీనిపై విస్తృత ధర్మాసనం పరిశీలించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో తదుపరి చర్యల కోసం ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వద్దకు పరిపాలనా పరంగా పంపాలని ద్విసభ్య ధర్మాసనం నిర్ణయించింది. తగిన సంఖ్యలో న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేసి, అంశంపై సమర్థవంతమైన, తుది నిర్ణయం తీసుకునేలా చేయాలని సూచించింది.

తీర్పు వెనక్కి తీసుకోవాలంటూ పిటిషన్

ఈ పరిణామాల నేపథ్యంలో భిన్నమైన తీర్పును రీకాల్ చేయాలని కోరుతూ ప్రత్యేక పిటిషన్ దాఖలైంది. సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ బుధవారం ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం ముందు ఈ అంశాన్ని ప్రస్తావించారు. పిటిషన్‌ను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీజేఐ తెలిపారు. తమ పిటిషన్?కు సంబంధించిన వివరాలను ధర్మాసనానికి న్యాయవాది గోపాల్ వివరించారు. తొలుత ఈ రీకాల్ పిటిషన్?ను జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం ముందు ప్రస్తావించినట్లు చెప్పారు. అయితే అనంతరం ఆ ధర్మాసనం నుంచి కేసును తప్పించారని, ప్రధాన న్యాయమూర్తి ముందు ఈ విషయాన్ని ప్రస్తావించాలని సూచించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే క్యూరేటివ్ పిటిషన్ కూడా దాఖలైందని ఆయన కోర్టుకు వెల్లడించారు. అయితే క్యూరేటివ్ పిటిషన్‌కు, ప్రస్తుతం దాఖలు చేసిన రీకాల్ పిటిషన్‌కు తేడా ఉందని స్పష్టం చేశారు. క్యూరేటివ్ పిటిషన్ తనదైన న్యాయపరమైన ప్రక్రియలో ముందుకు వెళ్లాల్సి ఉంటుందని, ప్రస్తుత దరఖాస్తు మాత్రం సెప్టెంబర్ 23న వెలువడిన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరుతోందని వివరించారు.

'ఎంపీలను కొడతారా ఇక్కడి నుంచి కదిలేదే లేదు'

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జంతర్ మంతర్‌కు ర్యాలీగా వెళ్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలను దిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో పోలీసులు తమను ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా రోడ్డు మీదే నేలపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. తనను అక్కడి నుంచి లేపేందుకు ప్రయత్నించగా, మహిళా పోలీసులు తనపై దాడి చేశారని, తన శరీరమంతా గోళ్లతో గాయపరిచారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీని కలవాలని వెళ్తుంటే ఎంపీలను కొడతారా? అని ప్రశ్నించారు. 'నేను ఇక్కడి నుంచి కదిలేది లేదు. కేవలం ఎన్నికల సంఘాన్ని కలవాలనుకున్న ఎంపీలతో వారు ప్రవర్తించే తీరు ఇదేనా? ఈ విధంగా ఎంపీలను కొడతారా? మహిళా పోలీసులు నన్ను గోళ్లతో గాయపరిచి కిందికి తోసేశారు. వారి బలగాలను వెనక్కి పిలవమనండి' అని ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు జంతర్ మంతర్ సమీపంలోని ఆందోళన స్థలం నుంచి ప్రియాంక గాంధీని బలవంతంగా తరలించారు.



రాహుల్ సహా పలువురు ఎంపీలు అదుపులోకి

మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు రెండు గంటల పాటు అదుపులో ఉంచుకుని ఆ తర్వాత విడుదల చేశారు. జంతర్ మంతర్‌కు చేరుకునే క్రమంలో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఎంపీలు ప్రయాణిస్తున్న బస్సులను కూడా నిరసన ప్రదేశానికి కొంత దూరంలోనే నిలిపివేశారు. ఈ క్రమంలోనే కొందరు కాంగ్రెస్ ఎంపీలు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు.

ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆగదు: మల్లికార్జున ఖర్గేమంగళవారం ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి అనుమతి లేకుండానే ప్రవేశించారనే ఆరోపణలపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలపై దిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ్య ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. 'మాపై ఎన్ని కేసులు పెట్టినా, ఎంతలా బెదిరించాలని చూసినా మేం భయపడేది లేదు. నవ్వుతూనే ముందుకెళ్తాం. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లాలనుకుంటున్నా పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని, వారు గూండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోతోందని మండిపడ్డారు. ఇదే అంశంపై స్పందించిన మరో కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా– శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం తమ ప్రజాస్వామ్య హక్కు అని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ని ప్రస్తావిస్తూ జంతర్ మంతర్ నిరసన ప్రదేశమైనప్పుడు అక్కడికి కూడా ఎంపీలను అనుమతించకపోతే ఎక్కడ ఆందోళన చేయాలని ప్రశ్నించారు. ఇక సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా కేంద్ర ప్రభుత్వంపైనా తమ పోరాటం కొనసాగుతుందని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. వరుసగా రెండో రోజు ప్రతిపక్షాల ఆందోళనసర్ ప్రక్రియపై ప్రతిపక్షాల ఆందోళన వరుసగా రెండో రోజు కొనసాగింది. మంగళవారం రోజు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లిన ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత రాహుల్, ప్రియాంక గాంధీ సహా కొందరు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలో నిరసన కొనసాగించారు. దాదాపు 9 గంటల పాటు ఆందోళన తర్వాత పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇక బుధవారం మధ్యాహ్నం ఖర్గే నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం జంతర్ మంతర్‌వైపు ర్యాలీగా బయల్దేరారు. ఈ నేపథ్యంలోనే దిల్లీలోని జంతర్ మంతర్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనేది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. కొనసాగుతుందని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. వరుసగా రెండో రోజు ప్రతిపక్షాల ఆందోళనసర్ ప్రక్రియపై ప్రతిపక్షాల ఆందోళన వరుసగా రెండో రోజు కొనసాగింది. మంగళవారం రోజు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లిన ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత రాహుల్, ప్రియాంక గాంధీ సహా కొందరు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలో నిరసన కొనసాగించారు. దాదాపు 9 గంటల పాటు ఆందోళన తర్వాత పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇక బుధవారం మధ్యాహ్నం ఖర్గే నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం జంతర్ మంతర్‌వైపు ర్యాలీగా బయల్దేరారు. ఈ నేపథ్యంలోనే దిల్లీలోని జంతర్ మంతర్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనేది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది.

ఎల్‌కే అడ్వాణీని కలిసిన ప్రధాని మోదీ

బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్‌కే అడ్వాణీని ఆయన నివాసంలో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం కలిశారు. ప్రభుత్వాధినేతగా 25ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో అడ్వాణీకి మోదీ కలిసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అడ్వాణీ ఆరోగ్య విషయాలను పీఎం మోదీ అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్?లో ఓ పోస్టు షేర్ చేశారు. 'అడ్వాణీజీని ఆయన నివాసంలో కలిసి, వారి ఆశీస్సులు తీసుకున్నాను. దశాబ్దాల తరబడి ఆయన అందించిన ప్రజా సేవ, జాతీయ జీవనంలో ఆయన చేసిన కృషి చెరగని ముద్ర వేశాయి. భారతదేశ పురోగతిని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు' అని పేర్కొంటూ అడ్వాణీతో దిగిన తాజా ఫొటోను మోదీ షేర్ చేసుకున్నారు. కాగా, పీఎం మోదీ ప్రభుత్వాధినేతగా నేటితో 25ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు సేవా సంకల్ప్ అభియాన్ పేరిట కార్యక్రమాలు నిర్వహించాయి. అంతకుముందు బుధవారం ఉదయాన్ని దిల్లీలోని శ్రీ వినాయక మందిరంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక పూజలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విఘ్నహర్త ఆశీస్సులతో అందరికీ మేలు జరగాలని, దేశం నిరంతర ప్రగతిపథంలో సాగాలని మోదీ ఆకాంక్షించారు.అనంతరం దిల్లీలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ



సందర్భంగా తన 25ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఈ స్థాయికి వస్తానని తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. పని చేయడమే తన ధర్మమని, దేశం కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి ఓటు బ్యాంకు రాజకీయాలు, కులాల వారీగా సమాజాన్ని విభజించడం అతిపెద్ద అవరోధాలని మోదీ హెచ్చరించారు.

ప్రపంచం చూపు భారత్ వైపు

ప్రస్తుతం ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందని అన్ని రంగాల్లో ఆవిష్కరణలతో కొత్త చరిత్ర లిఖించడానికి ఇదే సరైన సమయమని మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేదని ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోందన్నారు. ఈ వేగాన్ని ఎవరూ ఆపలేరన్నారు. భారత తయారీ విమానాల గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు త్వరలో వస్తుందన్నారు. ప్రత్యర్థుల విమర్శలే తనను లోతుగా ఆలోచించేలా చేసి బలోపేతం చేశాయని అన్నారు.

సంపాదకీయం

అమెరికా నిజంగానే
దివాళా తీస్తుందా?

మొదటి నుంచీ ఎలాన్ మస్క్‌కి ఒక ప్రత్యేకత ఉంది. ఇతరులు భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నప్పుడు.. తాను ఆ భవిష్యత్తును తయారు చేయాలని ప్రయత్నిస్తుంటారు. ఎలక్ట్రిక్ కార్ల నుంచి అంతరిక్ష ప్రయాణం వరకు ఆయన చేసిన ప్రయోగాలు అందుకు ఉదాహరణ. అందుకే అమెరికా ఆర్థిక భవిష్యత్తుపై ఆయన చేసిన హెచ్చరికను కూడా మార్కెట్లు, టెక్ ప్రపంచం, పెట్టుబడిదారులు ఆసక్తిగా గమనిస్తున్నాయి. " అమెరికా దివాళా తీసే అవకాసం ఉంది" అని చెప్పినప్పుడు అది సాధారణ కామెంట్‌గా మిగలలేదు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వర్గాల్లో చర్చ మొదలైంది.మస్క్ చెప్పింది నిజంగా అమెరికా రేపే దివాళా తీస్తుందన్న హెచ్చరికేనా? లేక భారీగా పెరుగుతున్న అప్పులు, వడ్డీ భారం, బడ్జెట్ లోటు గురించి ఆయన చెబుతున్న అసలు సమస్యను మనం మరో కోణంలో చూడాలనా? అమెరికా జాతీయ రుణం గురించి మాట్లాడినప్పుడు మస్క్ ఈ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ఏఐ రోబోటిక్స్ సాంకేతికతలు గనుక లేకపోతే అమెరికా ఆర్థికంగా తీవ్ర చిక్కుల్లో పడుతుందని, అప్పుల ఊబి నుంచి గట్టెక్కడానికి ఇవి తప్ప మరో మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు.అయితే మస్క్ మాటల అంతరార్థం "అమెరికా దగ్గర రూపాయి (డాలర్) కూడా లేకుండా పోయింది" అని కాదు; పెరుగుతున్న అప్పుల వేగాన్ని దేశ ఆర్థిక వృద్ధి దాటలేకపోతే అసలు సమస్య మొదలవుతుందనేదే ఆయన ఆందోళన. అమెరికా ఇప్పటికే అప్పులపై చెల్లిస్తున్న వడ్డీ ఖర్చు రికార్డు స్థాయికి చేరడమే ఈ భయానికి ప్రధాన కారణం.అమెరికా జాతీయ రుణం ఇప్పటికే 40 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఆర్థిక విధానాలు దీర్ఘకాలంలో స్థిరంగా కొనసాగలేవని, రుణం-జీడీపీ నిష్పత్తి భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని అమెరికా ట్రెజరీ స్వయంగా అంగీకరించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందిఇక్కడ అసలు సమస్య అప్పు చేయడం మాత్రమే కాదు, దానిపై చెల్లిస్తున్న వడ్డీ భారం ఏటికేటా కొండలా పెరిగిపోవడం. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం కేవలం అప్పులపై వడ్డీ చెల్లించడానికే ఏడాదికి సుమారు 1 ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. అంటే ప్రభుత్వం సేకరించే ప్రతి ఐదు డాలర్ల ఆదాయంలో దాదాపు ఒక డాలర్ కేవలం వడ్డీలకే సరిపోతోంది. "అప్పు చేసి పప్పు కూడు తిన్నంత కాలం బాగానే ఉన్నా, అసలు కంటే వడ్డీయే ఎక్కువైనప్పుడు" అసలు కథ మొదలవుతుంది. అమెరికా విషయంలో సరిగ్గా ఇదే జరుగుతుండటంతో ఆర్థిక నిపుణులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆమోదయోగ్యమైన 'రిజర్వ్ కరెన్సీ' అయిన డాలర్‌ను ముద్రించే అధికారం అమెరికాకు ఉంది. కాబట్టి దేశం పూర్తిగా దివాళా తీసి, మూతపడిపోతుందనే కోణంలో మస్క్ వ్యాఖ్యలను చూడలేం. కానీ, పెరుగుతున్న అప్పుల వల్ల వడ్డీ భారం పెరిగి, దానికోసం మరింత అప్పు చేయాల్సి రావడం, దానివల్ల మార్కెట్‌లో వడ్డీ రేట్లు మరింత పెరిగిపోవడం లాంటి 'డెట్ స్పైరల్' ఏర్పడే ప్రమాదం ఖచ్చితంగా ఉంది. దిగ్గజ ఆర్థికవేత్త రే డాలియో, జేపీ మోర్గాన్ సీఈఓ జేమీ డైమన్ వంటి వారు కూడా ఇదే రుణ విషవలయం గురించి అమెరికాను హెచ్చరించడం గమనార్హం.అప్పుల సుడిగుండం నుంచి బయటపడటానికి ఏ దేశానికైనా రెండే మార్గాలుంటాయి: ఒకటి ఖర్చులు తగ్గించుకోవడం, రెండు ఆర్థిక వ్యవస్థను వేగంగా పెంచడం. మస్క్ రెండవ మార్గాన్ని ఎంచుకున్నారు. రోబోటిక్స్ రంగాల వల్ల మానవ ఉత్పాదకత పదింతలు పెరిగితే, వస్తువులు, సేవల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతుంది. తద్వారా ఆర్థిక వ్యవస్థ పరిమాణం పెరిగి, ప్రభుత్వానికి పన్నుల రూపంలో భారీ ఆదాయం వస్తుంది.ఫలితంగా అప్పు-జీడీపీ నిష్పత్తి తగ్గుతుందని మస్క్ భావిస్తున్నారు. ఆయన ఆలోచనలో రోబోట్ అనేది కేవలం ఒక యంత్రం కాదు, దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించే గ్రోత్ ఇంజిన్. అయితే, అంత త్వరగా అంతటి ఉత్పాదకతను సాధించగలదా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.అమెరికాలో పెద్ద ఆర్థిక సంక్షోభం తలెత్తితే అది వారి సొంత సమస్య మాత్రమే కాదని, గ్లోబల్ ఎకానమిలో భాగంగా భారత్‌పై కూడా దాని ప్రభావం ఖచ్చితంగా ఉంటుందని మనం గ్రహించాలి. అమెరికా బాండ్ యీల్డ్స్ పెరిగితే విదేశీ పెట్టుబడిదారులు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి తమ డబ్బును ఉపసంహరించుకుని అమెరికా ఆస్తుల్లో పెట్టుబడి పెడతారు. దీనివల్ల భారత స్టాక్ మార్కెట్లలో హెచ్చుతగ్గులు రావడమే కాకుండా రూపాయి విలువ పడిపోయే అవకాశం ఉంది.డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడితే మన దిగుమతుల ఖర్చు భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకునే క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు రవాణా ఖర్చులు ప్రియమవుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే నిత్యావసరాలు, కూరగాయల ధరలు పెరిగి హైదరాబాద్‌లో ఉండే ఒక సామాన్య కుటుంబం నెలవారీ బడ్జెట్‌పై నేరుగా ప్రభావం పడుతుంది. భారతీయ ఐటీ రంగానికి ఇది రెండు రకాల పరిణామాలను తెచ్చిపెట్టవచ్చు. ఒకవైపు అమెరికా కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రాజెక్టులను కుదిస్తే ఐటీ అవుట్‌సోర్సింగ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. మరోవైపు, తమ ఖర్చులను వేగంగా తగ్గించుకోవడానికి వారు ఆశ్రయిస్తే, మన ఐటీ కంపెనీలకు సరికొత్త అవకాశాలు తలుపు తడతాయిమొత్తానికి, మస్క్ చెప్పినట్లుగా అమెరికా వెంటనే దివాళా తీయకపోవచ్చు కానీ, పెరుగుతున్న అప్పులు మరియు వడ్డీ భారం నిజంగానే ఆ దేశానికి పెద్ద తలనొప్పిగా మారాయి. మస్క్ హెచ్చరికలో కొంత అతిశయోక్తి ఉన్నప్పటికీ, అమెరికా అప్పుల సమస్యను ప్రపంచం ఇక ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయలేదనేది పచ్చి నిజం.అందుకే ఇప్పుడు ఆలోచించాల్సింది "అమెరికా దివాళా తీస్తుందా,లేదా?" అని కానే కాదు, పెరుగుతున్న అప్పుల భారం కంటే వేగంగా, అమెరికా తన ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించగలదా లేదా అనేదే! దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

యూపీఐ చెల్లింపుల వెనుక ఖర్చెవరిది?



భారతదేశంలోని డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఒక విప్లవాత్మక మార్పు తీసుకొచ్చింది. ఒక క్యూఆర్ కోడ్‌తో క్షణాల్లో డబ్బు చెల్లించవచ్చు. వినియోగదారుడిపై నేరుగా ఎలాంటి రుసుము లేకపోవడం యూపీఐ విస్తరణకు ప్రధాన కారణాల్లో ఒకటి. అయితే అధిక విలువ కలిగిన కొన్ని వ్యాపార లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించాలన్న నిర్ణయం యూపీఐ ఆర్థిక వ్యవస్థలో ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తున్నది. 2026 అక్టోబర్ 15 నుంచి రూ.2,000కు మించిన నిర్దిష్ట వ్యాపార లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ వర్తించనున్నది. ఇకపై యూపీఐ వాడిన ప్రతిసారీ వినియోగదారుడు రుసుము చెల్లించాల్సి వస్తుందని కాదు. ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి చేసే చెల్లింపులు ఉచితంగానే ఉంటాయి. అలాగే రూ.2,000 వరకు చేసే వ్యాపార చెల్లింపులపైనా ఈ రుసుము ఉండదు. క్యూఆర్ కోడ్ ద్వారా యూపీఐ చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకు కూడా కొన్ని రక్షణలు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ అంచనా ప్రకారం దాదాపు 96 శాతం వ్యాపార లావాదేవీలు ఈ కొత్త రుసుము పరిధిలోకి రావు. ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి. ఎండీఆర్ అనేది వినియోగదారుడిపై నేరుగా విధించే పన్ను కాదు. వ్యాపారి డిజిటల్ చెల్లింపును స్వీకరించడానికి చెల్లించే వ్యవస్థాపక రుసుము. ఉదాహరణకు రూ.10,000కు సంబంధించిన లావాదేవీపై 0.4 శాతం రుసుము అంటే రూ.40 అవుతుంది. కొన్ని లావాదేవీలకు గరిష్ఠ పరిమితులు, కొన్ని ముఖ్యమైన రంగాలకు ప్రత్యేక రేట్లు కూడా ఉన్నాయి. ఈ మార్పు వెనుక ఆర్థిక కారణం కూడా ఉన్నది. యూపీఐ వినియోగదారుడికి ఉచితంగా కనిపించినప్పటికీ, దాన్ని నిర్వహించడం మాత్రం ఉచితం కాదు. బ్యాంకులు, చెల్లింపు సంస్థలు సర్వర్లు, సైబర్ భద్రత, మోసాల నివారణ, సమాచార వ్యవస్థల నిర్వహణ, వినియోగదారుల సేవల కోసం నిరంతరం ఖర్చు చేయాలి. 2026 ఆగస్టులోనే యూపీఐ ద్వారా సుమారు రూ.2,400 కోట్ల లావాదేవీలు జరిగాయి. వాటి మొత్తం విలువ దాదాపు రూ.27.7 లక్షల కోట్లు. ఇప్పటివరకు జీరో ఎండీఆర్ విధానాన్ని ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాల ద్వారా కొనసాగించింది. దీని వల్ల చిన్న దుకాణదారుడు కూడా ఎలాంటి లావాదేవీ రుసుము గురించి ఆలోచించకుండా యూపీఐ చెల్లింపులను స్వీకరించగలిగాడు. అయితే యూపీఐ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఈ మొత్తం వ్యవస్థ నిర్వహణ ఖర్చును ప్రభుత్వమే భరించాలా? కొత్త మార్గాలను అన్వేషించడం అవసరమా అనే చర్చ జరుగుతున్నది. యూపీఐ చెల్లింపులపై రుసుము విధించడంపై రాజకీయ వివాదం కూడా ఉన్నది. అమెరికా ఒత్తిడి, అంతర్జాతీయ చెల్లింపు సంస్థల ప్రయోజనాల కారణంగానే ఈ మార్పు తీసుకొచ్చారని ప్రతిపక్షాల నేతలు ఆరోపిస్తున్నారు. వీసా, మాస్టర్ కార్డ్ వంటి అంతర్జాతీయ చెల్లింపు సంస్థలు సాధారణంగా వ్యాపారుల నుంచి రుసుములు వసూలు చేసే విధానంలో పనిచేస్తాయి. దీనికి భిన్నంగా భారతదేశం యూపీఐని దాదాపు జీరో రుసుముతో అభివృద్ధి చేసింది. రాజకీయ వివాదాల సంగతి పక్కనపెడితే అసలు ఆందోళన మాత్రం చిన్న వ్యాపారులపై పడే ప్రభావం. పెద్ద వ్యాపార సంస్థ ఒక చిన్న రుసుమును భరించగలిగినా, తక్కువ లాభాలతో నడిచే చిన్న దుకాణదారుడికి అది భారంగా మారుతుంది. వ్యాపారి ఆ ఖర్చును తన లాభంలో నుంచి భరించవచ్చు, లేక పోటీ పరిస్థితులను బట్టి వస్తువులు, సేవల ధరల్లో పరోక్షంగా సర్దుబాటు చేయవచ్చు. వినియోగదారుడిపై నేరుగా ఈ రుసుమును వేయకూడదని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ, ఆ నిబంధన అమలు ఎలా జరుగుతుందన్నది కీలకం. అందువల్ల యూపీఐపై చర్చను 'ఇక నుంచి చెల్లింపులకు రుసుము' అనే సరళమైన ప్రశ్నకు పరిమితం చేయకూడదు. యూపీఐ విజయానికి కారణమైన సరళత, తక్కువ వ్యయం, ప్రజల నమ్మకం దెబ్బతినకుండా, ఈ భారీ డిజిటల్ మౌలిక వ్యవస్థను దీర్ఘకాలం ఆర్థికంగా నిలకడగా ఎలా నిర్వహించాలన్నదే అసలు ప్రశ్న. యూపీఐని కోట్లాది ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన నమూనాను కాపాడుతూనే, దాని నిర్వహణ ఖర్చును ఎవరు, ఎంతవరకు భరించాలి? ఈ ప్రశ్నకు సమతుల్యమైన సమాధానమే భవిష్యత్తులో యూపీఐ విజయాన్ని నిర్ణయిస్తుంది. నుంచి రుసుములు వసూలు చేసే విధానంలో పనిచేస్తాయి. దీనికి భిన్నంగా భారతదేశం యూపీఐని దాదాపు జీరో రుసుముతో అభివృద్ధి చేసింది. రాజకీయ వివాదాల సంగతి పక్కనపెడితే అసలు ఆందోళన మాత్రం చిన్న వ్యాపారులపై పడే ప్రభావం. పెద్ద వ్యాపార సంస్థ ఒక చిన్న రుసుమును భరించగలిగినా, తక్కువ లాభాలతో నడిచే చిన్న దుకాణదారుడికి అది భారంగా మారుతుంది. వ్యాపారి ఆ ఖర్చును తన లాభంలో నుంచి భరించవచ్చు, లేక పోటీ పరిస్థితులను బట్టి వస్తువులు, సేవల ధరల్లో పరోక్షంగా సర్దుబాటు చేయవచ్చు. వినియోగదారుడిపై నేరుగా ఈ రుసుమును వేయకూడదని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ, ఆ నిబంధన అమలు ఎలా జరుగుతుందన్నది కీలకం. అందువల్ల యూపీఐపై చర్చను 'ఇక నుంచి చెల్లింపులకు రుసుము' అనే సరళమైన ప్రశ్నకు పరిమితం చేయకూడదు. యూపీఐ విజయానికి కారణమైన సరళత, తక్కువ వ్యయం, ప్రజల నమ్మకం దెబ్బతినకుండా, ఈ భారీ డిజిటల్ మౌలిక వ్యవస్థను దీర్ఘకాలం ఆర్థికంగా నిలకడగా ఎలా నిర్వహించాలన్నదే అసలు ప్రశ్న. యూపీఐని కోట్లాది ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన నమూనాను కాపాడుతూనే, దాని నిర్వహణ ఖర్చును ఎవరు, ఎంతవరకు భరించాలి? ఈ ప్రశ్నకు సమతుల్యమైన సమాధానమే భవిష్యత్తులో యూపీఐ విజయాన్ని నిర్ణయిస్తుంది. నుంచి రుసుములు వసూలు చేసే విధానంలో పనిచేస్తాయి. దీనికి భిన్నంగా భారతదేశం యూపీఐని దాదాపు జీరో రుసుముతో అభివృద్ధి చేసింది. రాజకీయ వివాదాల సంగతి పక్కనపెడితే అసలు ఆందోళన మాత్రం చిన్న వ్యాపారులపై పడే

ఈసీ వివాదం.. ప్రజాస్వామ్య గందరగోళం



ఎన్నికల సంఘం కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు కేవలం అధికార-విపక్షాల మధ్య సాగే రాజకీయ రగడ మాత్రమే కాదు, ఇది రగులుతున్న కాగడా. అది సంస్థాగత చట్టబద్ధతకు, పారదర్శకతకు సంబంధించిన లోతైన ప్రశ్న. భారత ఎన్నికల సంఘం ఈసీఐ) సాధారణ ప్రభుత్వ విభాగం కాదు. ఇది రాజకీయ, ప్రభుత్వ కుట్రల ఎత్తుగడలు, ఏ పనిచేసైనా గెలిచితీరాలి అనే నిరంతర ఎన్నికల దుర్మార్గాలు. రాజ్యాంగం అధికరణ 324 కింద ఏర్పాటైన ఒక స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థ ఈసీ. ఓటరు జాబితా తయారీ నుంచి ఎన్నికల నిర్వహణ వరకు దీని నిర్ణయాలు దేశ ప్రజాస్వామ్య పునాదులను నిర్దేశిస్తాయని పాఠాలు వింటున్నాం. మరోవైపు ఇటీవల ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలపై కథనాలు వెలువడుతున్నాయి. సీఈసీ తీరుపై పోరాటాలు, ఆందోళనలు ధర్నాలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక వెల్లడించిన అంతర్గత పత్రాల ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్) ప్రక్రియ తీరుపై 10 నెలల్లో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు (సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి) 14 సార్లు కీలక అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొన్నది. అభ్యంతరాల్లో కీలకమైనది, ఫామ్ 6 మార్పు. కొత్త ఓటరు నమోదు కోసం ఉద్దేశించిన 'ఫామ్ 6'లో పౌరులు తమ తల్లిదండ్రులు లేదా తాతముత్తాతల పేర్లు గత జాబితాలో ఉన్నాయా లేదా చెప్పే ఒక డిక్లరేషన్‌ను ఈసీ పొందుపరిచింది. నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన ఫామ్‌ను మార్చాలంటే 'రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960'కు సవరణ చేయాలి. అలాంటి సవరణ ఏదీ లేకుండా, కమిషన్ పూర్తి ఆమోదం లేకుండా మార్పులు ఎలా జరిగాయన్నది కీలక ప్రశ్న. 'నమోదు' పేరుతో, 'తొలగింపు' అధికారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్' (ఈఆర్వో) పరిధిలోనిది. అయితే, కేంద్రీకృత సాఫ్ట్‌వేర్ వ్యవస్థల ద్వారా స్థానిక అధికారుల నిర్ణయాలను తలకిందులు చేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. చట్టం కల్పించిన అధికారాలను ఒక కంప్యూటర్ కోడ్ లేదా కేంద్ర సర్వర్ అధిగమించకూడదు. ఉదాహరణకు బెంగాల్ అప్పీళ్ల వివాదం. లక్షల సంఖ్యలో ఓటర్ల తొలగింపు, పునరుద్ధరణలకు సంబంధించి ఎన్నికల సంఘం పేరిట దాఖలైన అప్పీళ్లకు చట్టబద్ధమైన ముందస్తు అనుమతి ఎవరిచ్చారనే ప్రశ్నకు సమాధానం కరువైంది. కొంచెం గతం నుంచి తవ్వుకుంటే తప్ప అర్థం కాదు. సంస్థాగత విశ్వసనీయత విషయంలో రాజకీయ పార్టీల వైఖరి ఏ విధంగా మారుతుందో చెప్పేందుకు 2006- 2026 మధ్య కాలంలోని పరిస్థితుల పోలిక అద్దం పడుతుంది. 2006లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ పాలనలో ఎన్నికల కమిషనర్ నవీన్ చావ్లాను తొలగించాలంటూ బీజేపీ మిత్రపక్షాలకు చెందిన 205 మంది ఎంపీల సంతకాలతో రాష్ట్రపతికి వినతిపత్రం ఇచ్చింది. కాంగ్రెస్‌కు చెందిన ఒక ట్రస్టుతో నవీన్ చావ్లా కుటుంబ సభ్యులకు ఆర్థిక సంబంధాలు ఉన్నాయని తెలిపింది. నాటి ప్రతిపక్ష బీజేపీ నీతులు వేరు. ఇప్పుడు స్వయంగా కమిషనర్లే ఎన్నికల విధానాలు, సాఫ్ట్‌వేర్ మార్పులపై అంతర్గతంగా అభ్యంతరం తెలుపుతున్నారు. నిర్ణయాలు చట్టబద్ధ అధికారాలతో జరుగుతున్నాయా లేదా అనే సంస్థాగత వివాదం నెలకొన్నది. టీఎన్ శేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పు స్పష్టం చేసినట్టు, ఎన్నికల సంఘంలో మెజారిటీ నిర్ణయాలు చెల్లుతాయి. భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. అయితే ప్రతి నిర్ణయమూ చట్టబద్ధమైన అధికారం ద్వారా జరిగిందా, దానికి సంబంధించిన లిఖితపూర్వక మినిట్స్ ఉన్నాయా అనేదే అసలు ప్రశ్న. రాజకీయ ఆరోపణలు పక్కనపెట్టి, ఎన్నికల సంఘం విశ్వసనీయత నిలబడాలంటే ఐదు ప్రశ్నలకు లిఖితపూర్వక డాక్యుమెంటరీ ఆధారాలతో సమాధానాలు లభించాలి. వివాదాస్పదమైన పరిపాలనా, సాంకేతిక మార్పులకు అసలు అనుమతి ఇచ్చింది ఎవరు? ఏ చట్టం లేదా ఏ నిబంధన ప్రకారం ఆ మార్పులను అమలు చేశారు? పూర్తిస్థాయి త్రిసభ్య కమిషన్ ముందు ఈ ప్రతిపాదనలు ఉంచి చర్చించారా? వ్యతిరేకత వచ్చినప్పుడు చట్టబద్ధమైన మెజారిటీ లేదా ఏకగ్రీవ పద్ధతిని పాటిస్తూ రికార్డు నమోదు చేశారా? సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు, సెంట్రల్ డేటాబేస్ ద్వారా స్థానిక ఎన్నికల నమోదు అధికారుల (ఈఆర్వో) అధికారాలను అధిగమించారా? అనూప్ బరన్‌వాల్ కేసులో సుప్రీంకోర్టు సూచిం చిన త్రిసభ్య ప్యానెల్ (ప్రధాని, ప్రతిపక్ష నేత, సీజేఐ) స్థానంలో కేంద్రం తెచ్చిన 2023 చట్టం ద్వారా సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రి చేరారు. ఇది ఎన్నికల కమిషన్ స్వతంత్రతపై న్యాయపరమైన సందేహాలకు తావిచ్చింది. గతంలో ఓటర్ల చేర్పులు, తొలగింపులు పూర్తిగా స్థానిక అధికారుల పరిశీలన ఆధారంగా జరిగేవి. నేడు కేంద్రీకృత సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్‌లు రావడంతో, క్షేత్రస్థాయి పరిశీలనను దాటి కేంద్ర సర్వర్‌లే కీలక నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయనే సాంకేతిక సవాళ్లు ముందుకు వచ్చాయి. కమిషన్ లోపల జరిగే చర్చలు గతంలో బయటకు వచ్చే వి కావు. అయితే ఇటీవలి దస్త్రాలు బహిర్గతం కావడంతో కమిషనర్ల మధ్య విధానపరమైన అసమ్మతి ఉన్నట్టు వెలుగుచూసింది. పాలక పక్షంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొకలా మాట్లాడటం రాజకీయ విన్యాసమే తప్ప రాజ్యాంగ నైతికత కాదు. ఎన్నికల సంఘం ఏ ఒక్క రాజకీయ కూటమి పక్షాననో ఉండటం కాదు, రాజ్యాంగం వైపు నిలబడటమే భారత ప్రజాస్వామ్యానికి రక్ష.

2023 చట్టం వచ్చిన మార్పులు?

సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కేంద్రం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ యాక్ట్-2023 ఆమోదింపజేసింది. సుప్రీంకోర్టు ఏమంటే ఏమున్నది.. పాలకపక్షానికి మెజారిటీ ఉన్నది. చట్టం ప్రతులను ఎంపీలు చదివినా చదువకపోయినా చట్టం తయారవుతుంది. ప్ర ధాని నామినేట్ చేస్తే కేంద్రమంత్రి సరే అంటా రు. కమిటీలో ప్రతిపక్షనేత ఉన్నా లేకపోయినా, ఆ ఇద్దరి నిర్ణయాన్ని వద్దన్నా అనకపోయినా ని యామకాలు జరిగిపోతాయి. ప్రభుత్వానికి 2:1 నిష్పత్తితో వీటో స్థాయి అధికారం లభిస్తుంది.

సుప్రీంకోర్టులో తాజా పిటిషన్లు వాదనలు కేంద్రం తీసుకొచ్చిన 2023 చట్టం రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, స్వేచ్ఛాయుత-నిష్పాక్షిక ఎన్నికల సూత్రానికి విరుద్ధమని పేర్కొంటూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్, డాక్టర్ జయ ఠాకూర్ తదితరులు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఎంపిక కమిటీ నుంచి సీజేఐని తొలగించి కేంద్ర మంత్రిని చేర్చడం ద్వారా కమిటీలో ప్రభుత్వం సంపూర్ణ ఆధిక్యత సంపాదించిందని, ప్రతిపక్ష నేత ఉనికి కేవలం నామమాత్రపు లాంఛనంగా మారిపోతుందని తెలిపారు. ఎన్నికల సంఘంపై కార్యనిర్వాహక వర్గానికి సంపూర్ణ నియంత్రణ దక్కడం వల్ల రాజ్యాంగ స్వతంత్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు.

పిటిషన్లను విచారించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం భిన్నాభిప్రాయాలతో తీర్పు ఇచ్చింది. ఈసీ స్వతంత్రంగా ఉండటమే కాదు, స్వతంత్రంగా పనిచేస్తున్నట్టు ప్రజలకు కనిపించాలని జస్టిస్ దీపాంకర్ దత్తా స్పష్టంచేశారు. అంపైర్‌ను ఎన్నుకోవడంలో ఒక పక్షానిదే పైచేయి ఉంటే, నిర్ణయాల విశ్వసనీయత దెబ్బతింటుందని తెలిపారు. రాజ్యాంగ సూత్రాలు ఇప్పటికే స్థిరపడ్డాయని, ప్రస్తుత ధర్మాసనమే ఈ చట్టాన్ని సమీక్షించవచ్చని భావించారు. ఇక జస్టిస్ సతీష్ చంద్ర శర్మ తీర్పులో పార్లమెంటు చేసిన చట్టంపై రాజ్యాంగబద్ధమైన లోతైన ప్రశ్నలు ఉన్నందున, దీనిని విస్తృత రాజ్యాంగ ధర్మాసనం తేల్చాల్సి ఉన్నదని అభిప్రాయపడ్డారు.

ప్రస్తుత పరిస్థితి ఏంది?

ద్విసభ్య ధర్మాసనంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, వివాదం మరింత జాప్యం కాకుండా ఉండేందుకు ఇద్దరు న్యాయమూర్తులు ఈ అంశాన్ని తగిన సంఖ్యాబలం కలిగిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ప్రస్తుతం ఈ చట్టం రాజ్యాంగబద్ధత, పార్లమెంటరీ అధికార పరిమితులు, ఎన్నికల వ్యవస్థ స్వతంత్రతకు సంబంధించిన తుది తీర్పు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణపై ఆధారపడి ఉన్నది. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, వివాదం మరింత జాప్యం కాకుండా ఉండేందుకు ఇద్దరు న్యాయమూర్తులు ఈ అంశాన్ని తగిన సంఖ్యాబలం కలిగిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ప్రస్తుతం ఈ చట్టం రాజ్యాంగబద్ధత, పార్లమెంటరీ అధికార పరిమితులు, ఎన్నికల వ్యవస్థ స్వతంత్రతకు సంబంధించిన తుది తీర్పు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణపై ఆధారపడి ఉన్నది. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, వివాదం మరింత జాప్యం కాకుండా ఉండేందుకు ఇద్దరు న్యాయమూర్తులు ఈ అంశాన్ని తగిన సంఖ్యాబలం కలిగిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ప్రస్తుతం ఈ చట్టం రాజ్యాంగబద్ధత, పార్లమెంటరీ అధికార పరిమితులు, ఎన్నికల వ్యవస్థ స్వతంత్రతకు సంబంధించిన తుది తీర్పు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణపై ఆధారపడి ఉన్నది. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, వివాదం మరింత జాప్యం కాకుండా ఉండేందుకు ఇద్దరు న్యాయమూర్తులు ఈ అంశాన్ని తగిన సంఖ్యాబలం కలిగిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ప్రస్తుతం ఈ చట్టం రాజ్యాంగబద్ధత, పార్లమెంటరీ అధికార పరిమితులు, ఎన్నికల

బిజినెస్

పోస్ట్ పెయిడ్ కస్టమర్లకు షాకిచ్చిన ఎయిర్‌టెల్..

టారిఫ్‌ల ధరలు పెంపు..!



దేశంలోని ప్రముఖ టెలికామ్ సంస్థ భారతీ ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు షాకిచ్చింది. పోస్ట్‌పెయిడ్ ప్లాన్ల టారిఫ్‌లను సుమారు 3 నుంచి 10 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలు ఈ నెల 8వ తేదీ (గురువారం) నుంచే అమల్లోకి వస్తాయని కంపెనీ స్పష్టంచేసింది. అయితే ధరల పెంపుతోపాటు వినియోగదారులను ఆకర్షించేందుకు కొత్తగా ఉచిత అంతర్జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని కూడా జోడించింది. తాజాగా సవరించిన ప్లాన్‌లు అన్నింటిలోనూ ప్రతి సిమ్‌కు ఏడాదికి ఒకసారి ఉచితంగా అంతర్జాతీయ రోమింగ్ ప్యాక్‌ను అందిస్తున్నట్లు ఎయిర్‌టెల్ తెలిపింది. ఈ కాంప్లిమెంటరీ ప్యాక్‌లో భాగంగా 5 రోజుల వ్యాలిడిటీతో 5జీబీ డేటా, 60 నిమిషాల కాల్స్, 25 అవుట్‌గోయింగ్ ఎస్ఎంఎస్, ఉచిత ఇన్‌కమింగ్ ఎస్ఎంఎస్ వంటి ప్రయోజనాలు లభిస్తాయి. తరచూ విదేశీ ప్రయాణాలు చేసేవారికి ఈ కొత్త బెనిఫిట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కంపెనీ భావిస్తున్నది. ఈ ప్లాన్ల కింద అపరిమిత డేటా, కాలింగ్ సౌకర్యాలు యథావిధిగా కొనసాగుతాయి. నూతన మార్పుల ప్రకారం.. వ్యక్తిగత కనెక్షన్ల కోసం ఉద్దేశించిన రూ.449 ప్లాన్ ధరను రూ.499కి పెంచారు. ఇక ఫ్యామిలీ ప్లాన్ల విషయానికొస్తే.. గతంలో రెండు సిమ్‌ల కోసం రూ.699గా ఉన్న ప్లాన్ ధర ఇప్పుడు రూ.749కి చేరింది. మూడు సిమ్‌లతో లభించే రూ.999 ప్లాన్ కోసం ఇకపై రూ.1,049 చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా నాలుగు సిమ్‌ల కోసం రూ.1,249, రూ.1,449 ధరలతో ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఐదు సిమ్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ స్టాండర్డ్ సబ్‌స్క్రిప్షన్‌తో వచ్చే ప్లాన్ ధరను రూ. 1,799గా నిర్ణయించారు. ఈ మార్పులపై భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ అమిత్ త్రిపాఠి మాట్లాడుతూ.. భారత మార్కెట్లో తమ పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు అత్యుత్తమ శ్రేణి అనుభవాన్ని అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. దేశంలోనే అత్యుత్తమ నెట్‌వర్క్ అనుభవంతోపాటు 5+పై ఫాస్ట్ లేన్ టెక్నాలజీ, స్పామ్, మోసాల నుంచి నిరంతర రక్షణ కల్పిస్తున్నామన్నారు.

ప్రభుత్వ స్కీముల్లో ప్రైవేట్ బ్యాంకులు



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి ముద్రా యోజన, స్టాండప్ ఇండియా సహా ఆర్థిక సమ్మిళితత్వానికి సంబంధించిన ప్రభుత్వ పథకాల్లో మరింతగా పాలుపంచుకో వాలని ప్రైవేట్ బ్యాంకులకు ఆర్థిక శాఖలో భాగమైన ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి సంజయ్ లోహియా సూచించారు. ఇందుకు సంబంధించి అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకుల చీఫ్‌లతో భేటీ సందర్భంగా ఆయన ఈ విషాలు తెలిపారు. అణగారిన వర్గాల ప్రజలకు సేవలందించడంపైనా, వారి బ్యాంకింగ్ అవసరాలను తీర్చడంపైనా మరింతగా దృష్టి పెట్టాలని ప్రైవేట్ బ్యాంకులను ఆయన కోరారు. భేటీ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల పురోగతిని సమీక్షించినట్లు ఆర్థిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

రుణ గ్రహీతలకు ఆర్‌బీఐ షాక్..

ఇంటి, వాహన రుణాలపై పెరగనున్న వడ్డీ రేటు..!



ప్రపంచ ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటు ను 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దాంతో రెపోరేటు 5.50 శాతానికి చేరింది. ఫ్లోటింగ్ ఇంట్రెస్ట్ రేటుకు హౌసింగ్, వెహికల్ లేదా ఇతర స్థిరాస్తి లోన్ తీసుకున్నవారిపై వడ్డీ భారం పడనుంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజులపాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతోపాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటును 5.75 శాతానికి పెంచారు. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దాంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జూలైలో ఇది 4.45 శాతంగా ఉంది. అదేవిధంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపోరేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు. ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపోరేటు పెరగవచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండవచ్చని ఎస్‌బీఐ రిసెర్చ్ పేర్కొన్నది.

పెరిగిన వడ్డీ భారం మీ లోన్‌పై ఏవిధంగా ప్రభావితం చూపుతుంది?

ఫ్లోటింగ్ ఇంట్రెస్ట్ రేటుకు హౌసింగ్, వెహికల్ లేదా ఇతర స్థిరాస్తి లోన్ తీసుకున్నవారిపై వడ్డీ భారం పడనుంది. ఈ వడ్డీ భారాన్ని ఆయా బ్యాంకులు రెండు రకాలుగా వినియోగదారునిపై వేయనున్నాయి. నేరుగా ఈఎంఐపైన వేస్తే మీరు చెల్లించే నెలవారి ఈఎంఐ పెరుగుతుంది. అలా కాకుండా లోన్ కాలవ్యవధి పైన కూడా వేయవచ్చు. అంటే.. ఈఎంఐలో తేడా రాకుండగ మొత్తం లోన్ చెల్లించే కాల వ్యవధి పెరుగుతుంది. బ్యాంకును సంప్రదించి ఈ రెండింటిలో ఏది మీకు వర్తించింది అనేది తెలుసుకోవచ్చు. ఈఎంఐ పెంచుకోవడం మంచిదా? లేక లోన్ కాలవ్యవధి పెంచుకోవడం మంచిదా అనేది ఆర్థిక నిపుణులను అడిగి తెలుసుకోవాలి.ప్రపంచ ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటు ను 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దాంతో రెపోరేటు 5.50 శాతానికి చేరింది. ఫ్లోటింగ్ ఇంట్రెస్ట్ రేటుకు హౌసింగ్, వెహికల్ లేదా ఇతర స్థిరాస్తి లోన్ తీసుకున్నవారిపై వడ్డీ భారం పడనుంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజులపాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతోపాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటును 5.75 శాతానికి పెంచారు. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దాంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జూలైలో ఇది 4.45 శాతంగా ఉంది. అదేవిధంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపోరేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు. ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపోరేటు పెరగవచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండవచ్చని ఎస్‌బీఐ రిసెర్చ్ పేర్కొన్నది.

పెరిగిన వడ్డీ భారం మీ లోన్‌పై ఏవిధంగా ప్రభావితం చూపుతుంది?

ఆర్బీఐ రెపో రేట్ పెంపు ప్రభావం..

భారీగా నష్టపోయిన



భారత స్టాక్ మార్కెట్ బుధవారం భారీగా నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 429 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 173 పాయింట్లు నష్టపోయింది. రెపో రేట్ పెంచుతూ ఆర్బీఐ తీసుకున్న నిర్ణయం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. రెపో రేటును ఆర్బీఐ 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) పెంచడంతో రెపో రేటు మొత్తం 5.50 శాతానికి పెరిగింది. 2023 ఫిబ్రవరి తర్వాత రెపో రేటును ఆర్బీఐ పెంచింది. ఈ నిర్ణయం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడింది. దీంతో స్టాక్ మార్కెట్ నష్టాల్లో కొనసాగింది. సెన్సెక్స్ 429.11 పాయింట్లు (0.59 శాతం) నష్టపోయి 72,638.70 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 173.05 పాయింట్లు (0.76 శాతం) నష్టపోయి 22,603.05 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 76.43 పాయింట్లు (0.43 శాతం) నష్టపోగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 15.71 పాయింట్లు (0.17 శాతం) లాభపడింది. నిఫ్టీ మెటల్ షేర్లు 2.33 శాతం పడిపోగా, నిఫ్టీ ఆటో 1.58 శాతం నష్టపోయింది. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ మాత్రం ఒక శాతం లాభపడింది. అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ స్వల్పంగా బలహీనపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో కోటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అత్యధికంగా కోటక్ బ్యాంక్ షేర్లు 2.21 శాతం లాభపడ్డాయి. మరోవైపు ఏసియన్ పెయింట్స్, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్, బీఈఎల్, టైటాన్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అత్యధికంగా నష్టపోయింది టైటాన్ (3.52 శాతం). డాలర్‌తో 45 పైసలు పడిపోయిన రూపాయి 96.77 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర స్వల్పంగా పెరిగింది. 0.98 శాతం పెరిగిన బ్యారెల్ క్రూడాయిల్ ధర 101.5 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

దంచికొట్టిన వార్నర్..

బంగ్లాదేశ్‌పై ఆసీస్ ఘన విజయం



ప్రపంచ ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటు ను 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దాంతో రెపోరేటు 5.50 శాతానికి చేరింది. ఫ్లోటింగ్ ఇంట్రెస్ట్ రేటుకు హౌసింగ్, వెహికల్ లేదా ఇతర స్థిరాస్తి లోన్ తీసుకున్నవారిపై వడ్డీ భారం పడనుంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజులపాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతోపాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటును 5.75 శాతానికి పెంచారు. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దాంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జూలైలో ఇది 4.45 శాతంగా ఉంది. అదేవిధంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపోరేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు. ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపోరేటు పెరగవచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండవచ్చని ఎస్‌బీఐ రిసెర్చ్ పేర్కొన్నది.

పెరిగిన వడ్డీ భారం మీ లోన్‌పై ఏవిధంగా ప్రభావితం చూపుతుంది?

ఫ్లోటింగ్ ఇంట్రెస్ట్ రేటుకు హౌసింగ్, వెహికల్ లేదా ఇతర స్థిరాస్తి లోన్ తీసుకున్నవారిపై వడ్డీ భారం పడనుంది. ఈ వడ్డీ భారాన్ని ఆయా బ్యాంకులు రెండు రకాలుగా వినియోగదారునిపై వేయనున్నాయి. నేరుగా ఈఎంఐపైన వేస్తే మీరు చెల్లించే నెలవారి ఈఎంఐ పెరుగుతుంది. అలా కాకుండా లోన్ కాలవ్యవధి పైన కూడా వేయవచ్చు. అంటే.. ఈఎంఐలో తేడా రాకుండగ మొత్తం లోన్ చెల్లించే కాల వ్యవధి పెరుగుతుంది. బ్యాంకును సంప్రదించి ఈ రెండింటిలో ఏది మీకు వర్తించింది అనేది తెలుసుకోవచ్చు. ఈఎంఐ పెంచుకోవడం మంచిదా? లేక లోన్ కాలవ్యవధి పెంచుకుంటే మంచిదా అనేది ఆర్థిక నిపుణులను అడిగి తెలుసుకోవాలి.వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2026 టోర్నీలో ఇవాళ ఆస్ట్రేలియా ఛాంపియన్స్, బంగ్లాదేశ్ ఛాంపియన్స్ జట్లు తలపడ్డాయి. షార్జా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బంగ్లాదేశ్‌పై 37 పరుగుల తేడాతో

స్పోర్ట్స్

సూపర్ కింగ్స్‌లోకి పోలార్డ్



వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో జట్టు మారాడు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌కు ఆడిన అతడు.. 2027 సీజన్ కోసం? జోబర్గ్ సూపర్ కింగ్స్‌తో జతకట్టాడు. ఇవాళ జరిగిన వేలంలో పోలార్డ్‌ను సూపర్ కింగ్స్ సొంతం చేసుకుంది. వేలానికి ముందు కేప్‌టౌన్ పోలార్డ్‌ను విడుదల చేసింది. దీంతో అతను 1.5 మిలియన్ ర్యాండ్‌ల (సుమారు రూ. 87 లక్షలు) బేస్‌ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. పోలార్డ్ సూపర్ కింగ్స్ జట్టులో విండీస్ సహచరులు జేసన్ హోల్డర్, అకీల్ హొసేన్ తదితరులతో కలుస్తాడు.

2027 సీజన్ కోసం జోబర్గ్ సూపర్ కింగ్స్ నిలుపుకున్న ఆటగాళ్లు..

జారెన్ బాచర్, మాథ్యూ డివిలియర్స్, లియుస్ డు ప్లూయ్, డోనోవన్ ఫెరీరా, డయాన్ ఫారెస్టర్, అకీల్ హొసేన్ (వెస్టిండీస్), డువాన్ జాన్సెన్, రిలీ రోసోవ్, జాంకో స్మిత్, ప్రేనెలన్ సుబ్రాయెన్, జేమ్స్ విన్స్ (ఇంగ్లండ్)

ప్రీ సైనింగ్: జేసన్ హోల్డర్ (వెస్టిండీస్)

కాగా, ఇవాళ జరుగుతున్న వేలంలో పోలార్డ్‌తో పాటు ట్రెంట్ బౌల్ట్, ఫాఫ్ డుప్లెసిస్ మార్క్యీ ప్లేయర్లుగా బరిలో ఉన్నారు. మొత్తం 19 ఖాళీల కోసం ఇవాల్టి వేలం జరుగుతుంది. 2027 సౌతాఫ్రికా టీ20 లీగ్ జనవరి 17 నుంచి ఫిబ్రవరి 21 వరకు జరగనున్న విషయం తెలిసిందే.దిగ్గజ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో జట్టు మారాడు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌కు ఆడిన అతడు.. 2027 సీజన్ కోసం? జోబర్గ్ సూపర్ కింగ్స్‌తో జతకట్టాడు. ఇవాళ జరిగిన వేలంలో పోలార్డ్‌ను సూపర్ కింగ్స్ సొంతం చేసుకుంది. వేలానికి ముందు కేప్‌టౌన్ పోలార్డ్‌ను విడుదల చేసింది. దీంతో అతను 1.5 మిలియన్ ర్యాండ్‌ల (సుమారు రూ. 87 లక్షలు) బేస్‌ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. పోలార్డ్ సూపర్ కింగ్స్ జట్టులో విండీస్ సహచరులు జేసన్ హోల్డర్, అకీల్ హొసేన్ తదితరులతో కలుస్తాడు.

2027 సీజన్ కోసం జోబర్గ్ సూపర్ కింగ్స్ నిలుపుకున్న ఆటగాళ్లు..

జారెన్ బాచర్, మాథ్యూ డివిలియర్స్, లియుస్ డు ప్లూయ్, డోనోవన్ ఫెరీరా, డయాన్ ఫారెస్టర్, అకీల్ హొసేన్ (వెస్టిండీస్), డువాన్ జాన్సెన్, రిలీ రోసోవ్, జాంకో స్మిత్, ప్రేనెలన్ సుబ్రాయెన్, జేమ్స్ విన్స్ (ఇంగ్లండ్)

ప్రీ సైనింగ్: జేసన్ హోల్డర్ (వెస్టిండీస్)

కాగా, ఇవాళ జరుగుతున్న వేలంలో పోలార్డ్‌తో పాటు ట్రెంట్ బౌల్ట్, ఫాఫ్ డుప్లెసిస్ మార్క్యీ ప్లేయర్లుగా బరిలో ఉన్నారు. మొత్తం 19 ఖాళీల కోసం ఇవాల్టి వేలం జరుగుతుంది. 2027 సౌతాఫ్రికా టీ20 లీగ్ జనవరి 17 నుంచి ఫిబ్రవరి 21 వరకు జరగనున్న విషయం తెలిసిందే.దిగ్గజ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో జట్టు మారాడు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌కు ఆడిన అతడు.. 2027 సీజన్ కోసం? జోబర్గ్ సూపర్ కింగ్స్‌తో జతకట్టాడు. ఇవాళ జరిగిన వేలంలో పోలార్డ్‌ను సూపర్ కింగ్స్ సొంతం చేసుకుంది. వేలానికి ముందు కేప్‌టౌన్ పోలార్డ్‌ను విడుదల చేసింది. దీంతో అతను 1.5 మిలియన్ ర్యాండ్‌ల (సుమారు రూ. 87 లక్షలు) బేస్‌ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. పోలార్డ్ సూపర్ కింగ్స్ జట్టులో విండీస్ సహచరులు జేసన్ హోల్డర్, అకీల్ హొసేన్ తదితరులతో కలుస్తాడు.

టీ20ల్లో ఏడవ ర్యాంక్‌కు చేరిన శ్రేయాస్ అయ్యర్



దుబాయ్: వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ సెంచరీ కొట్టిన శ్రేయాస్ అయ్యర్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. కెరీర్‌లోనే బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. 43 బంతుల్లో 102 రన్స్ చేసిన అయ్యర్.. టీ20ల్లో ప్రస్తుతం ఏడవ ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరో వైపు వన్డే కెప్టెన్ శుభమన్ గిల్.. ఆ ఫార్మాట్ బ్యాటింగ్ పొజిషన్‌లో టాప్‌లో ఉన్నాడు. తొలి టీ20లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయాస్ ఏకంగా 18 స్థానాలను మెరుగుపరుచుకున్నాడు. ఆ ఫార్మాట్‌లో బెస్ట్ ర్యాంక్ సాధించిన మూడవ భారత బ్యాటర్‌గా నిలిచాడు. టీ20ల్లో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. తిలక్ వర్మ 10వ స్థానంలో నిలిచాడు. టాప్-10 స్థానాల్లో నలుగురు భారత బ్యాటర్లు ఉండడం గమనార్హం. యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ 8 స్థానాలు ఎగబాకి 46వ ర్యాంక్‌కు చేరుకున్నాడు.వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ సెంచరీ కొట్టిన శ్రేయాస్ అయ్యర్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. కెరీర్‌లోనే బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. 43 బంతుల్లో 102 రన్స్ చేసిన అయ్యర్.. టీ20ల్లో ప్రస్తుతం ఏడవ ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరో వైపు వన్డే కెప్టెన్ శుభమన్ గిల్.. ఆ ఫార్మాట్ బ్యాటింగ్ పొజిషన్‌లో టాప్‌లో ఉన్నాడు. తొలి టీ20లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయాస్ ఏకంగా 18 స్థానాలను మెరుగుపరుచుకున్నాడు. ఆ ఫార్మాట్‌లో బెస్ట్ ర్యాంక్ సాధించిన మూడవ భారత బ్యాటర్‌గా నిలిచాడు. టీ20ల్లో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. తిలక్ వర్మ 10వ స్థానంలో నిలిచాడు. టాప్-10 స్థానాల్లో నలుగురు భారత బ్యాటర్లు ఉండడం గమనార్హం. యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ 8 స్థానాలు ఎగబాకి 46వ ర్యాంక్‌కు చేరుకున్నాడు.